RNI : APTEL/25/A0108

# మహి న్యూస్

www.mahinewsindia.com

MAHI NEWS

epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 129, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజీలు : 8, వెల రూ. 2, /- ఆదివారం -09 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## చర్చలకు సిద్ధం.. కానీ లొంగిపోయే ప్రసక్తే లేదు

- ఆంక్షలతో తమను లొంగదీసుకోలేరన్న ఇరాన్ అధ్యక్షుడు
- అంతర్జాతీయ సమస్యలపై చర్చలకు ఎప్పుడూ సిద్ధమేనని స్పష్టీకరణ
- అణు కార్యక్రమం పేరుతో ఆంక్షలు విధిస్తున్నారని ఆగ్రహం
- ఆసియా దేశాలతో బంధం బలోపేతంపై దృష్టి పెట్టామన్న పెజెష్కియాన్



అమెరికా సహా పాశ్చాత్య దేశాలు విధిస్తున్న ఆర్థిక, దౌత్యపరమైన ఆంక్షలపై ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా స్పందించారు. శాంతియుత చర్చలకు తాము ఎల్లప్పుడూ సిద్ధమే అయినా, బలవంతపు ఆంక్షలు, బెదిరింపులతో తమను లొంగదీసుకోవచ్చని భావిస్తే అది అపోహే అవుతుందని ఆయన తేల్చి చెప్పారు. ప్రపంచ దేశాలతో పరస్పర గౌరవంతో కూడిన మిగతా 2లో

## అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు.. నా అనుభవంతో చెబుతున్నా

- అభివృద్ధికి, ఓట్లకు సంబంధం లేదని కిరణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్య
- తన నియోజకవర్గంలోని ఓ గ్రామంలో జరిగిన అనుభవాన్ని పంచుకున్న వైనం
- కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేసినా.. ఎన్నికల్లో మెజారిటీ భారీగా తగ్గిపోయిందని వెల్లడి



ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. అభివృద్ధి చేస్తే ప్రజలు గెలిపిస్తారా? వారి సమస్యలు తీరిస్తే ఓట్లు వేస్తారా? అనే అంశంపై తన రాజకీయ అనుభవాన్ని రంగరించి ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. అభివృద్ధి చేసినంత మాత్రాన ఎన్నికల్లో గెలుస్తామనుకోవడం పొరపాటని, ఓట్లు మానవ సంబంధాలపై ఆధారపడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. తన సొంత నియోజకవర్గంలో ఎదురైన ఒక సంఘటనను మిగతా 2లో

## 'తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం..'



- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు.
- ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, ఒంటరిగానే తెలంగాణలో పోటీకి దిగుతామన్నారు.
- రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ' తెలంగాణలో అధికారంలోకి రావడం కోసం రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నాం.

ఢిల్లీ: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పని చేస్తామని పార్టీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టం చేశారు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోమని, మిగతా 2లో

## సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు

- ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- వరి సాగులో అప్రమత్తంగా ఉండాలి: మంత్రి ఉత్తమ్
- సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.
- భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.
- నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు.
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.
- మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు.
- 2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

**జిల్లా నీటిపారుదల సలహా మండళ్ల పునరుద్ధరణ**



సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, **R&R** కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. మిగతా 2లో

## వెల్లంపల్లిని వైసీపీ నేతలే పుచ్చిపోయిన వంకాయలతో కొడతారు



- విజయవాడ పశ్చిమ టీడీపీ ఇన్‌ఛార్జిగా ప్రమాణ స్వీకారం చేసిన బుద్దా వెంకన్న
- వెల్లంపల్లిని ఊసరవెల్లి అన్న వెంకన్న
- శత్రువుపైకి వెళ్లేందుకు పది అడుగులు ముందే ఉంటానని హెచ్చరిక

వైసీపీ నేత, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌పై టీడీపీ నేత బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే సమయంలో ఆయన జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... వెల్లంపల్లి రాజకీయ నాయకుడు కాదని, పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడని తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గాన్ని గతంలో తీవ్రంగా చిన్నాభిన్నం చేశారని, రాజకీయ ఊసరవెల్లి అయిన మిగతా 2లో

## చంద్రబాబు సర్కార్ నిర్ణయం మహిళలు, చిన్నారులకు చీకటి రోజు

**రాజకీయ ఈర్ష్యతో 'దిశ' రద్దు దురదృష్టకరం**

- మహిళల భద్రతకు అత్యంత రక్షణగా నిలిచిన వ్యవస్థ
- మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారం
- ఫోన్‌లో ఎస్‌వోఎస్ బటన్ నొక్కినా, ఫోన్‌ను ఐదు సార్లు షేక్ చేసినా పోలీసులకు సమాచారం



మహిళల భద్రతలో దేశానికే దిశా నిర్దేశం చేసిన 'దిశ'ను ఉపసంహరించుకుంటూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. చంద్రబాబు మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలో మహిళలు, చిన్నారులకు ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీవే క్షుద్ర రాజకీయాలు!



జలాల్లో కేంద్రమైనా, రాష్ట్రమైనా నష్టం కలిగించేలా వ్యవహరిస్తే తిరుగుబాటు తప్పదు

జిఆర్ఎంబి సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరఫున ఏం చెప్తారు? ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి అని డిమాండ్ చేశారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

జిఆర్ఎంబి సమావేశం ఎజెండాను ఒప్పుకున్నారా? ఈ సమావేశానికి హాజరవుతారా? హాజరైతే తెలంగాణ ప్రజల తరఫున ఏం చెప్తారు? మిగతా 2లో

## డిగ్రీలతో పాటు దేశం కోసం ఏదైనా చేయాలనే కలను మోసుకెళ్తున్నారు

**నేనేం బాబా బాగేశ్వర్‌ను కాదు, కానీ..!**

- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో బాబా బాగేశ్వర్ పేరును ప్రస్తావించిన ప్రధాని
- 3,000 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీల ప్రదానం, ప్రతిభావంతులకు పురస్కారాలు
- ప్రతిభావంతులైన విద్యార్థినుల సంఖ్య పెరగాలంటూ సరదాగా వ్యాఖ్య



ప్రధాని నరేంద్ర మోదీ నేడు ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాబా బాగేశ్వర్ (ధీరేంద్ర కృష్ణ శాస్త్రి) పేరును ప్రస్తావించి సభలో నవ్వులు పూయించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి మనసులోని ఆలోచనలను సరదాగా ఊహించి చెప్పారు."మీరంతా ఈ రోజు ఇక్కడ సమావేశమయ్యారు. కానీ, మిగతా 2లో

## కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు



- రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు.
- గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.

రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. మిగతా 2లో

## చేసిన మంచిని చెప్పకపోతే, తప్పుడు ప్రచారమే నిజమనుకుంటారు

- టీడీపీ యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం శిక్షణా తరగతులు
- గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కేడర్‌కు చంద్రబాబు పిలుపు
- ప్రభుత్వ పథకాలు, మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచన
- డీఎస్సీపై ప్రతిపక్షం చేసిన దుష్ప్రచారాన్ని సమర్థంగా ఎదుర్కొన్నామని వెల్లడి
- పార్టీలో క్రమశిక్షణ తప్పితే జీరో టాలరెన్స్ విధానం ఉంటుందని హెచ్చరిక
- ప్రతి ఎన్నికలోనూ గతంలో కంటే ఎక్కువ ఓట్లు సాధించాలని లక్ష్య నిర్దేశం
- ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
- తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇంఛార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు ఆయన హాజరై ప్రసంగించారు.

**గొడ్డలి పార్టీ కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి**




ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో 'గొడ్డలి పార్టీ' చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలను ఎప్పటికప్పుడు సమర్థంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మిగతా 2లో

## డీఎస్సీపై సీబీఐ విచారణ చేపట్టే వరకు నిరసనలు ఆగవు'



- ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా.
- చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు.

ఏపీ డీఎస్సీలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి ఆర్కే రోజా. చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. మిగతా 2లో

# తెలంగాణ గడ్డపై పేదల కోసం పోరాడిన ధీరుడు పండుగల సాయన్న

:- మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి సందర్భంగా పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు ఆధ్వర్యంలో నాయకులు ప్రజా ప్రతినిధులు పండగల సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాటం పేదల కోసం పరితపించిన మనసు కల వ్యక్తి,అన్యాయంపై తిరుగుబాటు చేసిన ధైర్యం తెలంగాణ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి పండుగ సాయన్న అని అన్నారు. పేదల పాలిట పెన్నిధిగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అన్యాయాన్ని ఎదిరించిన పోరాట యోధుడిగా తెలంగాణ రాబిన్ హుడ్ గా పేర్కొంటారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, బడుగు బలహీన వర్గాల కోసం నిలబడిన ఆయన ధైర్యసాహసాలు నేటికీ ప్రజల జ్ఞాపకాల్లో నిలిచాయి. అధికారం, అణచివేతలకు ఎదురొడ్డి సామాన్యుల పక్షాన నిలిచిన సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు ముదిరాజ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి,విద్యార్థులకు ఫీజు రీయిం బర్స్ మెంట్ స్కాలర్షిప్స్ విడుద ల చేయాలీఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

తెలంగాణ, ఆగస్టు 8, రిపోర్టర్.: పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబ ర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని శుక్రవారం రోజున ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లా డుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే విద్యార్థులకు న్యాయం చేస్తామ ని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీకి విద్యార్థులు నిరు ద్యోగులు వారి తల్లి తండ్రు లు నమ్మి కాంగ్రెస్ పార్టీ ఓట్లు వేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సీఎం బాధ్యత లు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు విద్యార్థి నిరుద్యోగులకు పూర్తిగా అన్యాయం చేసారని మంద నరేష్ అన్నారు, ముఖ్య మంత్రి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సి న పరిస్థితి వచ్చిందని అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బంది పడుతున్నా రని అన్నారు అదేవిధంగా ప్రభుత్వా విద్యాసంస్థను బలోపే తం చేసి అక్రమంగా ఫీజుల దోపి డీ చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకొని అనుమ తులు లేని విద్యాసంస్థలను మూసివేయాలని మంద నరేష్ అన్నారు అదేవిధంగా తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖమంత్రినీ నియమించి విద్యార్థులకు న్యాయం చేయకపోతే విద్యార్థుల పక్షాన ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మంద నరేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఏబీఎస్ఎఫ్ వరంగల్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కెయూ అధ్యక్షులు అడ్డా రాజేష్ జిల్లా నాయకులు పోతుగంటి ఉదయ్ కిరణ్ కార్తీక్ వెంకటేష్ భాను సాయి కిరణ్ వెంకటేష్ ప్రసన్న కళ్యాణి ప్రవళిక పల్లవి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్లోని విశ్వేశ్వరయ్య భవన్లో బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

హైదరాబాద్ జిల్లా, ఆగస్టు 8 : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం. నిర్దుష్టమైన, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రక్రియలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలని చెప్పారు బూత్ స్థాయి నుండి పార్టీని మరింత పటిష్టం చేయా లని సూచించారు ?ఈ కార్యక్ర మంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు గారు, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మ్మెల్సీ లు రాష్ట్ర పదాధికారులు జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత పార్టీ కార్యకర్తలకే దిక్కులేదు.. ప్రజలకు ఇంకేం న్యాయం చేస్తారు?

## వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్

కొయ్యూరు ఆగస్టు 8 : సొంత పార్టీ కార్యకర్తలను ముప్పతిప్పలు పెట్టిన నాయకులే, ఇప్పుడు "ఇంటింటికీ తెలుగుదేశం" అంటూ ప్రచారం చేసుకుంటున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్ ఎద్దేవా చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గత 19 రోజులుగా ఇద్దరు అక్కాచెల్లెల్లు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎండనక, వాననక ఒక చెట్టు కింద శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా అధికారులకు గానీ, టీడీపీ నాయకులకు గానీ కనీసం చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.ఈ నిరసన చేపట్టిన ఇద్దరు అక్కాచెల్లెళ్ల కుటుంబం టీడీపీ ఆవిర్భావం నుండి ఆ పార్టీలోనే కొనసాగుతున్న నిజమైన కార్యకర్తల కుటుంబమని అచ్యుత్ గుర్తుచేశారు. ఆ కుటుంబంలో పెద్ద కూతురు కాకురు లోవదేవికి రావాల్సిన వీఆర్పీ ఉద్యోగాన్ని విధుల్లోకి తీసుకోకుండా అడ్డుకుని ఆపేశారని, అంతేకాకుండా చిన్న కూతురు కాకురు సుధారాణికి కడుపులో ఉన్న బిడ్డ 7వ నెలలోనే మరణించినా, కనీసం మానవత్వం లేకుండా ఆమెను కూడా వీఆర్పీ ఉద్యోగం నుండి తొలగించారని,టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి వర్గ రాజకీయాల కారణంగానే ఈ ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఉద్యోగాలు పోయాయని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. సొంత పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను వర్గ రాజకీయాల కక్షతో ముప్పతిప్పలు పెట్టి ఉద్యోగాల నుండి తొలగించి, 19 రోజులుగా నిరసన తెలుపుతున్నా పట్టించుకోని నాయకత్వం, 'ఇంటింటికీ తెలుగుదేశం' అంటూ ప్రజల ముందుకు ఎలా వెళ్తున్నారని ప్రశ్నించారు.ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని అచ్యుత్ పేర్కొన్నారు. ఓట్ల కోసం ప్రతీ రాజకీయ నాయకుడు ప్రజల వద్దకు వస్తారని, కానీ కష్టకాలంలో తమ పార్టీ కార్యకర్తలకే న్యాయం చేయలేనివారు సామాన్య ప్రజలకు ఏం న్యాయం చేస్తారో ప్రజలంతా ఆలోచించుకోవాలని ఆయన హితవు పలికారు.

# తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీ స్కాం



తెలంగాణ ఆగస్టు 9, : ఒకే ఆధార్ నంబర్ రెండు పేర్లు రెండు ఉద్యోగాలువేర్వేరు శాఖల్లో ఉద్యోగులుగా లక్షల జీతాలు దోచుకుంటున్న అక్రమార్కులు,40 అనుమానా స్పద కేసుల్లో 80 మంది డూప్లి కేట్ ఉద్యోగుల గుర్తింపు, తెలంగాణలో రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, వైద్య, విద్యా శాఖల్లో దాదాపు 80 మంది నకిలీ ఉద్యోగులను గుర్తించిన ఆర్థిక శాఖ,ఒకే ఆధార్ నంబర్పై, రెండు పేర్లు, రెండు ఉద్యోగాలు చేస్తూ, రెండు శాఖల నుంచి లక్షల్లో జీతం దోచుకుంటు న్న డూప్లికేట్ ఉద్యోగులు,ఉద్యో గుల ఆధార్ కార్డు వివరాలు పరిశీలించే క్రమంలో బయట పడిన కుంభకోణం,ఒకే ఆధార్ నంబర్పై ఓ శాఖలో పురుషుడి గా, మరో శాఖలో మహిళగా నమోదైన ఉద్యోగి, మరో ఆధార్ నంబర్పై ఒక శాఖలో ఒక మతం పేరు, మరో శాఖలో మరో మతం పేరుతో ఉద్యోగిగా నమోదైనట్టు గుర్తింపు,వీరంతా రెగ్యులర్ ఉద్యోగులు కావడం గమనార్హం ప్రజారోగ్య శాఖలో డి.ప్రమీల రాణి, కె.ప్రమీల పేరుతో ఒకే ఆధార్ నంబర్పై రెండు ఉద్యోగాలువిద్యా శాఖలో కిందింటి మోహన్ రెడ్డి, బసిరెడ్డి మోహన్ రెడ్డి పేర్లతో ఒకే ఆధార్ నంబర్పై రెండు ఉద్యోగాలు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ విభాగంలో డి.లావణ్య, రమాదేవి పేరిట ఒకే ఆధార్ నంబర్పై రెండు ఉద్యోగాలు, రెవెన్యూ శాఖలో అన్నపూర్ణ, డీజీపీ కార్యాలయంలో అన్నపూర్ణ పేరిట ఒకే ఆధార్ నంబర్పై రెండు ఉద్యోగాలు, రెండు జీతాలు,పంచాయతీరాజ్ శాఖలో సంతోష్ కుమార్ నీలకంఠ, బీర సతీష్ రెడ్డిల పేరిట ఒకే ఆధార్ నంబర్పై రెండు ఉద్యోగాలు, అదే శాఖలో చిలుకూరి సుదర్శన్, పలస ముత్యాలు పేరిట డూప్లికేట్ ఉద్యోగాలు గుర్తింపు,ఇలా అనేక శాఖల్లో ఒకే ఆధార్ నంబర్తో రెండు ఉద్యోగాలు చేస్తున్నట్టు నకిలీ పత్రాలు సృష్టించి లక్షల్లో జీతాలు కొల్లగొడుతున్న డూప్లి కేట్ ఉద్యోగులు,కేవలం మార్చి, ఏప్రిల్, మే నెలల్లోనే ఒక్కో డూప్లికేట్ ఉద్యోగి దాదాపు రూ.5 లక్షల జీతం అందుకు న్నట్టు గుర్తించడంతో విచారణకు ఆదేశించిన చీఫ్ సెక్రటరీ

# కళలు గోడల మధ్యే కాదు.. ప్రజల మధ్యకు రావాలి

గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 8 : ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక మరియు సాంస్కృతిక కమిషన్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని కొరటెపాడులో 2 రోజులపాటు నిర్వహిస్తున్న "అమరావతి చిత్రకళా వీధి" ప్రారంభ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులు, శిల్పకారులు,



విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కళలు మానవాళి కనుగొన్న అత్యంత ప్రాచీనమైన భాష అని పెమ్మసాని అన్నారు. మనుషులు మాట్లాడక ముందే చిత్రాలు గీశారని, అక్షరాలు పుట్టక ముందే తమ ఆలోచనలను రాతిపై చెక్కారని తెలిపారు. వేల సంవత్సరాల క్రితం జరిగిన రాజకీయ చర్చలు మరుగునపడిపోయినా, ఆనాటి శిల్పాలు, కళారూపాలు మాత్రం నేటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచాయని చెప్పారు. ఇప్పుడు మనం సృష్టించే కళలు కూడా భవిష్యత్ తరాలకు చరిత్రగా మిగులుతుందని పేర్కొన్నారు. కళలు ఒక జాతి సంస్కృతికి ప్రతిబింబం, సమాజ చరిత్రకు సాక్ష్యం, ఒక తరానికి



వారసత్వం, ఒక ప్రాంత సృజనాత్మకతకు ప్రతీక అని డా. పెమ్మసాని అన్నారు. కళలు కేవలం గోడల మధ్య ఉండకూడదని, ప్రజల మధ్యకు రావాలని, ప్రతి కళాకారుడికి స్ఫూర్తినిచ్చేలా, వారికి గౌరవం తీసుకువచ్చేలా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్న సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కల్చర్ అండ్ క్రియేటివిటీ చైర్పర్సన్ తేజస్విని పొడబాటిలకు డా. పెమ్మసాని కృతజ్ఞతలు తెలిపారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ ఒక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలంటే పట్టుదల, ప్యాషన్ ఎంతో అవసరమని అన్నారు. గత సంవత్సరం రాజమండ్రిలో సుమారు 500 మంది కళాకారులతో ఇటువంటి కార్యక్రమం నిర్వహించగా, ఈసారి గుంటూరులో దాదాపు 800 మంది కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చారని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల కారణంగా ట్రాఫిక్ సమస్యలు ఉన్నప్పటికీ, కళాకారులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ పోలీసులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు. కార్యక్రమం వల్ల ప్రజలకు కొంత అసౌకర్యం కలిగినా, కళాకారులను ప్రోత్సహించేందుకు గుంటూరు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సాఫ్ట్వేర్ ఇంజనీర్ లేదా డాక్టర్ కాలేరని, ప్రతి వ్యక్తిలో ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను వెలికితీసే అవకాశాలు సమాజంలో ఉండాలని డా. పెమ్మసాని అన్నారు. కళలు ఎంతోమందికి ప్రశాంతతను అందించడంతో పాటు, వ్యక్తుల్లో కొత్త ఆలోచనలు, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. గుంటూరు ప్రజలు "అమరావతి చిత్రకళా వీధి"ని సందర్శించి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శిల్పకళ, జానపద కళలు, సాంప్రదాయ, ఆధునిక కళారూపాలను ఆస్వాదించాలని కోరారు. విద్యార్థులు కళాకారులతో మమేకమై వారి అనుభవాలను తెలుసుకుని, కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. కళాకారులకు గుర్తింపు, గుంటూరుకు గౌరవం, ఆంధ్రప్రదేశ్కు ఖ్యాతి తీసుకువచ్చేలా "అమరావతి చిత్రకళా వీధి" వంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని డా. పెమ్మసాని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.



# పరిగి నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ విజయవంతం సాగుతుంది...

**టిపిసిసి జనరల్ సెక్రెటరీ పరిగి నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జి జంగారెడ్డి.**
**99 శాతం పూర్తి.. మరో రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేస్తాం!**
**ఎమ్మెల్యే నివాసంలో మున్సిపల్ చైర్ పర్సన్ కుదుముల రజిత వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు జి వెంకట రాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుండెల రామకృష్ణారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ్ పుల్లారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్ తో కలిసి పత్రిక విలేకరుల సమావేశం**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు టిపిసిసి ట్రైనింగ్ కమిటీ చైర్మన్, పరిగి ఎమ్మెల్యే డా. టి. రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎస్ ఐ ఆర్ పై అవగాహన, శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తున్నారు. ఆయన మార్గదర్శకత్వంలో పరిగి నియోజకవర్గంలో ాా×= ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తున్నాయని టిపిసిసి జనరల్ సెక్రటరీ, పరిగి నియోజకవర్గ ఎస్ ఐ ఆర్ ఇన్చార్జ్ జంగా రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలోని



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో జంగా రెడ్డి మాట్లాడుతూ.. పరిగి నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. డా. టి. రామ్మోహన్ రెడ్డి గారు టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్గా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఏ లకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నారని జంగా రెడ్డి తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఆయన అందిస్తున్న శిక్షణ, సూచనలు, మార్గదర్శకత్వం వల్ల క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలు కలుగుతోందన్నారు.

### పరిగిలో 99 శాతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పూర్తి

పరిగి నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ప్రత్యేక దృష్టితో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 99 శాతం ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను కూడా రాబోయే రెండు రోజుల్లో 100 శాతం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఏ లు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లను సంప్రదిస్తున్నారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణతో పాటు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

### ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వని వారు వెంటనే సమర్పించాలి

ఇంకా రెండు రోజుల సమయం ఉన్నందున, ఇప్పటివరకు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించని అర్హత కలిగిన ఓటర్లు వెంటనే తమ ఫారాలను సమర్పించాలని జంగా రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఓటర్లకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించి సందేహాలు ఉన్నట్లయితే, తమ పరిధిలోని బిఎల్ఏ లు, బూత్ స్థాయి నాయకులు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

### ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు, ప్రజాస్వామ్యానికి బలమైన ఆయుధం అని జంగా రెడ్డి పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటు హక్కును ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా, తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. "ఓటు హక్కు మన హక్కు మాత్రమే కాదు.. మన బాధ్యత కూడా. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడంతో పాటు, ఎన్నికల సమయంలో తప్పనిసరిగా వినియోగించుకోవాలి" అని జంగా రెడ్డి అన్నారు.

### కాంగ్రెస్ శ్రేణుల కృషి అభినందనీయం

ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో పరిగి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పి ఎల్ ఏ లు, బూత్ స్థాయి శ్రేణులు చేస్తున్న కృషిని జంగా రెడ్డి అభినందించారు. ప్రతి బూత్ను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమన్వయంతో పనిచేయడం వల్లే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ 99 శాతం వరకు విజయవంతంగా పూర్తయిందని అన్నారు. మిగిలిన రెండు రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి, పరిగి నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని జంగా రెడ్డి పిలుపునిచ్చారు.

### ప్రతి ఓటు విలువైనదే

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు సమానమైన విలువ ఉంటుందని, ఒక ఓటు కూడా ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తి కలిగి ఉంటుందని జంగా రెడ్డి అన్నారు. అందువల్ల అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. పరిగి నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఎ బూత్ స్థాయి శ్రేణులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డా. టి. రామ్మోహన్ రెడ్డి మార్గదర్శకత్వంలో పరిగి నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసి, అర్హత కలిగిన ప్రతి ఓటరి హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని జంగా రెడ్డి స్పష్టం చేశారు.

### కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఈ కార్యక్రమంలో పరిగి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటరాములు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బద్రి గారి రాజ్ పుల్లారెడ్డి , మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, రాజపుల్లారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్, కౌన్సిలర్ ఏజాజ్, కో-ఆప్షన్ సభ్యులు అక్బర్, ఎన్రోలర్లు నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తా

**నెలలోపు మంచినీళ్ళు, విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తాం**
**కొమరాడ, అనాకోడేరు, ఈలంపూడి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అంజిబాబుకు విన్నవించుకున్న గ్రామస్తులు.**

భీమవరం ఆగస్టు 9 ప్రతినిధి. భీమవరం ; భీమవరం మండలంలోని కొమరాడ అనాకోడేరు, ఈలంపూడి గ్రామాల్లోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. శనివారం మూడు గ్రామాలకు చెందిన గ్రామస్తులు ఎమ్మెల్యే అంజిబాబును కలిసి పలు సమస్యలను వివరించారు. విద్యుత్, మంచినీళ్ళు, రోడ్ల సదుపాయాలను కల్పించాలని గ్రామస్తులు కోరారు. దీనిపై ఎమ్మెల్యే అంజిబాబు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ఈ మూడు గ్రామాల సమస్యలను నెలరోజుల్లోగా పరిష్కరిస్తామని, సీసీ రోడ్లు, మంచినీళ్ళు, ట్రాన్స్ ఫార్మర్లు వేసి విద్యుత్ సౌకర్యాన్ని అందిస్తామన్నారు. గ్రామస్తులు, నీటి సంఘం ప్రెసిడెంట్ గంజాల స్వామి నాయుడు, పల్లలరాజు, రావిరాజు, యర్రంశెట్టి కృష్ణ, రాట్నాల రాజ, యర్రంశెట్టి సుబ్రహ్మణ్యం, రాట్నాల సత్యనారాయణ, యర్రంశెట్టి లక్ష్మణ్, ఈలంపూడి త్రినాథ్ రాజు, గొల్ల వెంకట సుబ్బయ్య, మోకా శ్రీనివాస్, పలపర్తి శ్రీను, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, గొంతి గణపతి రావు, సుంకర పద్మజి, యర్రంశెట్టి కృష్ణ , మూడు గ్రామాల పెద్దలు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీపై వైఎస్సార్ అసత్య ఆరోపణలు



భీమవరం ఆగస్టు 8 ప్రతినిధి. భీమవరం ; మెగా డీఎస్సీపై వైఎస్సార్ సీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు అసత్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం భీమవరంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించామని, డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్ సీపీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మరని ఆయన విమర్శించారు. వైకాపా ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై దీక్షలు చేస్తూ ప్రజలకు అవాంఛనీయ ఇబ్బందులు సృష్టిస్తున్నారన్నారు. వైకాపా చేస్తున్న మెగా డీఎస్సీ అక్రమాల ఆరోపణలు నిరాధారమని, వాస్తవాలను వక్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై, ప్రభుత్వంపై వైకాపా నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ సమరశంఖం

**టేకులవీధి నుంచి ఉత్సాహంగా పాదయాత్ర**
**సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'కి పిలుపు**



అల్లూరి జిల్లా చింతపల్లి ( నేషనల్ న్యూస్ ప్రతినిధి) ఆగస్టు :-08: కేంద్రంలోని బీజేపీ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ పోరుబాట పట్టింది. మండలంలోని టేకులవీధి గ్రామం నుంచి సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాదయాత్ర నిర్వహించారు. టేకులవీధిలో ప్రారంభమైన ఈ యాత్ర చింతపల్లికి చేరుకుంది. అనంతరం చింతపల్లిలో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. పదేళ్ల మోదీ పాలనలో దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగిపోయాయని, నిత్యావసరాల ధరలతో సామాన్యుల బతుకు భారంగా మారిందని ధ్వజమెత్తారు. యువతకు ఉద్యోగాల కల్పనలో కేంద్రం విఫలమైందని, వరుస పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు శాశ్వత ఉద్యోగాలు లేకుండా కాంట్రాక్ట్ విధానాలతో వారి శ్రమను దోచుకుంటున్నారని మండిపడ్డారు. రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరకు (ఎంఎస్పి) చట్టబద్ధత కల్పించాలని, సార్వత్రిక విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు. దళిత, ఆదివాసీలపై దాడులను తక్షణమే అరికట్టాలన్నారు. ఈవీఎంల పనితీరుపై సర్వత్రా అనుమానాలు ఉన్నందున తిరిగి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని, ఎన్నికల్లో ధనప్రవాహాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వమే ఎన్నికల నిధులు సమకూర్చాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం "బద్లావ్ జరూరీ హై - మార్పు కావాలి" అనే నినాదంతో రాబోయే సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' మహా ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి పొత్తూరు చిన్నారావుతో పాటు పార్టీ నాయకులు గెమ్మెలి కుజ్జన్న, పోటుకూరి కామేశ్వరరావు, కొర్ర మల్లేశ్వరరావు, వంతల నూకరాజు, గెమ్మెలి మల్లయ్య, మర్రి రాము, కొర్రా బాలు, మర్రి మహేష్, కొర్రా వంశి, కుడుముల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా 'వృద్ధ' మేఘాలు!

## ముందుగానే ముదిమి ఛాయలు
## ఒత్తిడి, ఒబేసిటీ ప్రధాన కారణాలు
## జీవనశైలి మారకుంటే ఇబ్బందే
## 'న్యూ సైంటిస్ట్'లో తాజా డేటా



ప్రపంచవ్యాప్తంగా వృద్ధాప్య ఛాయలు తమ సహజ గమనంతో కాకుండా, ఇంకాస్త వేగంగా కమ్ముకొస్తున్నాయని వైద్య పరిశోధకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒత్తిడి, వేడిమి, ఊబకాయం, హృద్రోగాలు, కేన్సర్ వంటివి మనుషుల సహజమైన వయసు (బయోలాజికల్ ఏజ్) పై ప్రభావం చూపి, లేనిపోని వయోభారాన్ని మోపుతున్నాయని అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా గతంలో కంటే వేగంగా వృద్ధాప్యం తరుముకొస్తోందని తాజా అధ్యయనం వెల్లడించింది. అయితే ఈ వేగాన్ని నెమ్మదింప జేసేందుకు మార్గాలు లేకపోలేదని శాస్త్రవేత్తలు భరోసా ఇస్తున్నారు. 1965 తర్వాత జన్మించినవారు, అంతకు దశాబ్దం క్రితం జన్మించిన వారి కంటే వేగంగా వార్ధక్యానికి చేరువవుతున్నారని, ఒకప్పుడు వృద్ధులకు శాపంగా పరిణమించిన వ్యాధులు ఇప్పుడు నడి వయసుకు ముందే వచ్చి వాలిపోతున్నాయని వాషింగ్టన్ విశ్వ విద్యాలయంలో తాజాగా



జరిగిన అధ్యయనం తెలిపింది.

### ఊబకాయం ఊతమిస్తోంది!

మనుషుల్లో వృద్ధాప్యం వేగవంతం అవుతున్న విషయాన్ని తొలిసారి 2016లో ఊబకాయంపై అధ్యయనం చేస్తున్న స్పెయిన్ వైద్య పరిశోధకుల బృందం గుర్తించింది. ఊబకాయ జీవ సంబంధమైన ప్రభావాలు వృద్ధాప్యాన్ని ముందే తెస్తున్నాయని పేర్కొన్నారు. ఊబకాయం వల్ల కొవ్వు కణాలు కరిగే సామర్థ్యం క్షీణించటం, జీవక్రియల్లో చురుకుదనం తగ్గటం, వాతం మూలంగా మూత్రపిండాలు, ఎముకలు, గుండె నాళాల వ్యవస్థ సహా శరీరంలోని అనేక అవయవాల పనితీరు సన్నగిల్లటం ఇందుకు కారణమని పరిశోధకులు అంటున్నారు.

### 17% ఎక్కువ వేగం

గత ఏడాది, వాషింగ్టన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు శీఘ్ర వృద్ధాప్య సంకేతాలను గమనించేందుకు యూకే బయోబ్యాంక్‌లో నిల్వ ఉన్న 1,50,000 మంది రక్త నమూనాలను విశ్లేషించారు. ఆ నమూనాలన్నీ 37 నుంచి 54 ఏళ్ల వారివి. ఆ పరిశోధనలో.. 1965 తర్వాత జన్మించిన వారిలో వృద్ధాప్య ఛాయలు 17 శాతం ఎక్కువ వేగంతో ఉన్నట్లు తేలింది. అంతేకాదు, వారిలో ముందుగానే ఊపిరితిత్తులు, జీర్ణావయవ, గర్భాశయ, పేగు క్యాన్సర్‌లు వచ్చే ప్రమాదం ఉన్నట్టు కూడా కనుగొన్నారు.

### మార్పులతో మెరుగవోచ్చు

నడి వయస్కులు వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ఊబకాయమే అంటున్నారు పరిశోధకులు. 'వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్' డేటా ప్రకారం 5-19 ఏళ్ల వారిలో ఊబకాయం రేట్లు 1975 - 2022 మధ్య సుమారు 1000 శాతం వరకు పెరిగాయి. జీవనశైలిలో మార్పులు చేసుకోవటం ద్వారా ఊబకాయాన్ని, వృద్ధాప్య వేగాన్ని తగ్గించుకోవచ్చని అధ్యయనవేత్తలు సూచిస్తున్నారు.

### 'వేడికీ' వయసు పైబడుతోంది!

ముందస్తు వార్ధక్యానికి కేవలం ఊబకాయం, ఒత్తిడి, కాలుష్యాలే కాదు.. వాతావరణ మార్పులూ దోహదపడుతున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో.. 56 ఏళ్లు పైబడిన 3,686 మంది వివరాలను పరిశోధకులు విశ్లేషించారు. వాతావరణంలోని అధిక ఉష్ణోగ్రతలకు గురైన వ్యక్తులు మరింత వేగంగా వృద్ధాప్యానికి చేరువవుతున్నారని, ఉష్ణోగ్రతలో ప్రతి 10 శాతం పెరుగుదల వారి వయసును 1.4 నెలలు పెంచుతోందని కనుగొన్నారు. గత ఆగస్టులో హాంకాంగ్ విశ్వవిద్యాలయంలో జరిగిన మరో అధ్యయనంలో 25,000 మంది వయోజనుల డేటా విశ్లేషించి.. అందులోనూ వేడి గాలుల ప్రభావాన్ని గుర్తించారు.

### వయోవేగాన్ని ఇలా కొలుస్తారు

ఎవరైనా ఎంత వేగంగా వృద్ధులవుతున్నారో తెలుసుకునేందుకు 'ఎపిజెనెటిక్' పరీక్ష చేస్తారు. దానిద్వారా ఆ వ్యక్తి డీఎన్ఏలో మార్పులను విశ్లేషించి వారి వృద్ధాప్య వేగాన్ని అంచనా వేస్తారు.

### పరిశోధన ముఖ్యాంశాలు

1965కి ముందు జన్మించిన వ్యక్తులలో.. ఇటీవలి దశాబ్దాలలో పుట్టినవారిలో కంటే నిదానంగా వృద్ధాప్యపు ఛాయలు కనిపిస్తున్నాయి. కొందరు వారి వాస్తవ వయసు కంటే 10 ఏళ్లు ఎక్కువగా లేదా 10 ఏళ్లు తక్కువగా (జీవనశైలి వల్ల) కనిపిస్తున్నారు. ఊబకాయం ఉన్నవారి జీవ గడియారాలు వేగంగా తిరుగుతున్నాయి. ఆరోగ్యకరమైన ఆహారం, లేదా బరువు తగ్గించే మందుల ద్వారా ఊబకాయాన్ని నివారించటం ద్వారా వయసు మీద పడే వేగాన్ని తగ్గించవచ్చు. వృద్ధాప్య వేగాన్ని వ్యాయామం ద్వారా గణనీయంగా తగ్గించుకోవచ్చు.

# సింపుల్ గా జాబ్ మారుతున్నారు!

## ఏడాదిలోనే కంపెనీని వదిలేస్తున్నారు
## వేతనమే జెన్ - జీ తరం తొలి ప్రాధాన్యత
## తర్వాతే.. పని సౌలభ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్

అసలే కుర్రకారు. వారి ఆలోచనలూ ఉడుకు రక్తంలా పరుగెడుతుంటాయి. ఉద్యోగం విషయంలోనూ అంతే. ఏళ్లకేళ్లు ఒకే కంపెనీలో ఉద్యోగం చేస్తూ కూర్చోవడానికి తాము ఒకప్పటి తరం కాదని తేల్చిచెబుతోంది జనరేషన్ -జీ. మంచి వేతనం దొరికితే ఏడాదిలోపే జంప్ చేస్తామని నిర్మొహమాటంగా కుండబద్దలు కొడుతున్నారీ తరం. విశ్వసనీయత, ఉద్యోగ స్థిరత్వం, కెరీర్ వృద్ధి.. ఇదంతా గతం. జీతం, పని సౌలభ్యం, వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌ఈ అంశాలే జెన్ -జీ తరానికి ఇప్పుడు కీలకంగా మారాయని రాండ్‌స్టాడ్ ఇండియా తాజా నివేదిక చెబుతోంది. పనికి తగ్గ వేతనం జెన్ -జీ నిపుణులకు ఒక ప్రాథమిక డిమాండ్‌గా ఉన్నప్పటికీ.. ఎప్పుడు, ఎక్కడ, ఎలా పని చేయాలన్న అంశాలకూ విలువ ఇస్తున్నారని 'ద జెన్ - జీ వర్క్‌ప్లేస్ బ్లూప్రింట్' పేరుతో రూపొందిన ఈ నివేదిక తెలిపింది. 1997-2007 మధ్య జన్మించిన జెన్ -జీ బ్యాచ్‌లో 35 కోట్ల మందికిపైగా ఉన్నారు. భారత జనాభాలో వీరి వాటా దాదాపు 27%.




### వృద్ధిని కోరుకుంటున్నారు

అదనపు సెలవు, పదవీ విరమణ ప్రయోజనాలు వంటి సంప్రదాయ ప్రోత్సాహకాలు జెన్ జీని పెద్దగా ఆకర్షించడం లేదు. వీటికి బదులుగా అర్థవంతమైన పని, అభ్యాస అవకాశాలను ఈ తరం కోరుకుంటోంది. చాలామంది ప్రయాణ అవకాశాలు, రిమోట్ గా పని చేసే సౌకర్యాలు ఉన్న కంపెనీల్లో కొనసాగేందుకు మొగ్గు చూపుతున్నారు. తరచూ కంపెనీలు మారడం తప్పుకాదనీ, సుదీర్ఘ ప్రయాణంలో భాగంగా వారు వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారని నివేదిక స్పష్టం చేసింది. ఎదగడానికి అవకాశాల కోసం చూస్తున్నందున తరచూ ఉద్యోగం మారుతున్నారని తెలిపింది.

### మారాల్సింది కంపెనీలే!

కంపెనీలు ఈ మార్పులకు అనుగుణంగా మారాలని నివేదిక సూచించింది. ఉద్యోగుల పనితీరు మెరుగుపరిచే అవకాశాలు కల్పించడం, మార్గదర్శకత్వం, వారితో మమేకం కావడం, సౌకర్యవంతమైన పని వాతావరణం వంటివి అమలు చేసే కంపెనీలు జెన్-జీ ప్రతిభను ఆకర్షించడమే కాకుండా.. దీర్ఘకాలం పాటు వీరిని తమ సంస్థల్లో ఉద్యోగులుగా నిలుపుకోగలుగుతాయని వివరించింది. అవకాశాలు బోలెడున్నాయని వారు దృఢ నిశ్చయంతో ఉన్నారని నివేదిక తెలిపింది. ఈ తరుణంలో ఉద్యోగావకాశాలు, అభివృద్ధి మార్గాలను ఈ జనరేషన్ కోసం ఎలా రూపొందించాలో కంపెనీలు పునరాలోచించుకోవాలని సూచించింది.

### బేరీజు వేసుకుని మరీ..

మెరుగైన అవకాశాలపై దృష్టి సారించినప్పటికీ తమ ఉద్యోగం / పాత్రలో తాము సమర్థులుగా భావిస్తున్నామని 81% మంది చెబుతున్నారు. 93% మిలీనియల్స్, 89% జెన్ -ఎక్స్‌తో పోలిస్తే 82% జెన్ -జీ తరం మాత్రమే తమ కంపెనీలో తమకు విలువ ఉందని భావిస్తున్నారు. 94% కంటే ఎక్కువ మంది కొత్త కంపెనీని ఎంచుకునే ముందు తమ దీర్ఘకాలిక ఆకాంక్షలకు తగ్గట్టుగా నూతన ఉద్యోగం ఉందా లేదా అని బేరీజు వేసుకుంటున్నారట. ప్రపంచవ్యాప్తంగా జెన్ -జీ తరంలో ఇలా ఆలోచించేవారి శాతం సగటు 79%.

# గుండె చెదిరే కాంతి!

## రాత్రిళ్లూ పట్టపగల్లవుతున్న నగరాలు
## ఇళ్లలోనూ లైట్లు, స్క్రీన్‌ల వెలుగులు
## కృత్రిమ కాంతులతో గుండెజబ్బులు
## అమెరికన్ హార్ట్ అసోసియేషన్ స్టడీ



స్పెషల్‌డెస్క్: రాత్రి పూట కళ్లు చెదిరే కాంతిలో ఉండటం వల్ల మెదడుపై ఒత్తిడి పెరిగి, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' (ఎ.హెచ్.ఎ.) ప్రాథమిక అధ్యయనంలో వెల్లడైంది. కాంతి తీవ్రత మెదడుపై ఒత్తిడిని కలిగించటమే కాక, ధమనుల వాపునకూ కారణమై పలు రకాల హృద్రోగాలకు దారితీస్తున్నట్లు అధ్యయనవేత్తలు గుర్తించారు. రాత్రిపూట ఉండే కృత్రిమ కాంతిని కూడా 'కాలుష్యమే' అంటున్నారు శాస్త్రవేత్తలు. అది ఎంత ఎక్కువ ఉంటే అంత ఎక్కువ కాలుష్యం అన్నమాట. ఇలా రాత్రిపూట కృత్రిమ కాంతికి, గుండెజబ్బులకు మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకునేందుకు 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' (ఎ.హెచ్.ఎ.) పరిశోధకులు.. ప్రధానంగా మెదడు స్కాన్‌లను పరిశీలించారు. వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం వంటి పర్యావరణ కారకాల ఒత్తిడి మన నరాలు, రక్తనాళాలను ప్రభావితం చేయటం ద్వారా గుండె జబ్బులకు దారితీస్తాయన్నది తెలిసిందే. అయితే ఇప్పుడు తీవ్రస్థాయి కాంతి కాలుష్యం కూడా అందుకు ఏ మాత్రం తీసిపోలేదని ఎ.హెచ్.ఎ. గుర్తించింది.

### గుండెపోటు అవకాశాలు ఎక్కువ

రాత్రిపూట అధిక స్థాయి కృత్రిమ కాంతికి గురవు తున్న వ్యక్తుల మెదడుపై ఒత్తిడి ఎక్కువగా ఉంటోంది. అది రక్తనాళాల వాపునకు కారణం అవుతోంది. మెదడు ఒత్తిడిని గ్రహించినప్పుడు అది రోగ నిరోధక ప్రతిస్పందనను ప్రేరేపించటం వల్ల రక్తనాళాల్లో వాపు మొదలౌతోంది. క్రమేణా ఈ వాపు... ధమనులు గట్టి పడటానికి దోహ దం చేసి గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతోంది. రాత్రిపూట ఎక్కువగా కాంతి అధికంగా పడిన వారిలో గుండెపోటు వచ్చే అవకాశం 47 శాతం ఎక్కువగా ఉంది. కృత్రిమ కాంతి ప్రభావం.. నిద్రించే వ్యవధి, శారీరక శ్రమ, సామాజిక ఆర్థిక స్థితిగతులు, పొరుగింటి చప్పుళ్లు వంటి అంశాలతో సంబంధం లేకుండా అందరిపైనా ఒకేలా ఉంటోంది. శరీరంపై కృత్రిమ కాంతి ఎక్కువగా పడటం వల్ల దేహధర్మాల సహజత్వానికి అంతరాయం ఏర్పడు తోంది. ఫలితంగా జీర్ణక్రియ మందగిస్తోంది. హార్మోన్ల సమతౌల్యం దెబ్బతింటోంది. తద్వారా అధిక రక్త పోటు, ఊబకాయం, మధుమేహం మొదలౌతున్నాయి. మెదడులో నాళాలు చిట్లటమూ జరుగుతోంది.

### ఇలా తగ్గించుకోవచ్చు

ఇండోర్ లైట్‌లను మసకబార్చటం, వెలుతురును తగ్గించే బ్లాక్ అవుట్ కర్టెన్‌లను ఉపయోగించటం, నిద్రకు ఉపక్రమించే ముందు స్క్రీన్ వర్క్ (స్మార్ట్‌ఫోన్ లేదా ల్యాప్‌టాప్ వంటివి) ఆపేయటం వంటివి మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తాయి.

### 35 శాతం అధికం

అమెరికా, యూకే వంటి దేశాల్లో జరిగిన పలు అధ్యయనాల ప్రకారం.. 5 ఏళ్ల పాటు రాత్రిపూట అధిక కృత్రిమ కాంతి ప్రభావం వల్ల హృద్రోగాల ప్రమాదం దాదాపు 35% వరకు ఎక్కువగా ఉందని తేలింది. గుండెకు ఆక్సిజన్, రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాలు సంకోచించే అవకాశాలూ (కరొనరీ ఆర్టెరీ డిసీజ్ సీఏడీ) ఎక్కువగా ఉన్నాయట.

# గూగుల్ ప్లే స్టోర్‌లో హానికర యాప్స్!

## ఇన్‌స్టాల్ చేసుకున్న కోట్లాది మంది యూజర్స్

- భారత్ లక్ష్యంగా సైబర్ నేరగాళ్ల మొబైల్ దాడులు
- ప్రపంచంలో పెరుగుతున్న ఆండ్రాయిడ్ మాల్వేర్
- వెల్లడించిన స్కేలర్ థ్రెట్‌ల్యాబ్జ్ తాజా నివేదిక

స్పెషల్ డెస్క్: టెలికం కంపెనీల దూకుడుతో దేశంలో ఇంటర్నెట్ సేవలు పల్లెలకూ చేరాయి. ఇంకేముంది టెక్నా లజీ వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. ఇదే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధమైంది. హానికరమైన సాఫ్ట్‌వేర్లతో మొబైల్, కంప్యూటర్లలోకి చొరబడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆండ్రాయిడ్ మాల్‌వేర్ పెరుగుతోంది. ఈ ముప్పు ఒక్క భారత్‌కే కాదు.. అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాకు సైతం ఇది తలనొప్పిగా పరిణమించింది.

### 239 మాల్‌వేర్ యాప్స్..

క్లౌడ్ సెక్యూరిటీ కంపెనీ స్కేలర్ థ్రెట్‌ల్యాబ్జ్ 2025 మొబైల్, ఐఓటీ, ఓటీ థ్రెట్ నివేదిక ప్రకారం 2024 జూన్ నుంచి 2025 మే మధ్య గూగుల్ ప్లే స్టోర్‌లో 239 హానికరమైన అప్లికేషన్లు (మాల్‌వేర్) వచ్చి చేరాయి. అంతర్జాతీయంగా మొత్తం 4.2 కోట్ల మంది వాటిని ఇన్‌స్టాల్ చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ఆండ్రాయిడ్ మాల్‌వేర్ దాడులు గతేడాదితో పోలిస్తే 67 శాతం పెరిగాయి. అయితే స్మార్ట్‌ఫోన్లపై దాడులకు సైబర్ నేరగాళ్లు ప్రపంచంలోనే అత్యధికంగా భారత్‌ను ఎంచుకున్నారని నివేదిక వెల్లడించింది.

### ఏమిటీ మాల్‌వేర్?

మాల్‌వేర్ అనేది హానికరమైన సాఫ్ట్‌వేర్. ఇది కంప్యూటర్ సిస్టమ్స్‌కు హాని, డేటాను దొంగిలించేందుకు.. అనధికారికంగా మొబైల్, కంప్యూటర్‌లోకి చొరబడేందుకు సైబర్ నేరస్తులు రూపొందించిన ఒక ప్రోగ్రామ్. ఇది కంప్యూటర్ పనితీరులో అంతరాయంతోపాటు ఇతర నష్టాన్ని కలిగిస్తుంది.

### మొబైల్ చెల్లింపులు లక్ష్యంగా..

గూగుల్ ప్లే స్టోర్ ప్లాట్‌ఫామ్‌లో ఉత్పాదకత, ఆటోమేషన్, టాస్క్, డేటా మేనేజ్‌మెంట్, కస్టమైజేషన్ వంటి హైబ్రిడ్, వర్క్‌ఫ్లో యాప్స్ కోసం వెతుకుతున్న వినియోగదారులే లక్ష్యంగా మాల్‌వేర్ దాడులు జరిగాయని నివేదిక వెల్లడించింది. టూల్స్ విభాగంలో చేరిన ఈ హానికరమైన యాప్స్ వినియోగదారులను ఎక్కువగా తప్పుదోవ పట్టిస్తున్నాయని వివరించింది. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ పేమెంట్ల జోరు కొనసాగుతుండటంతో కార్డు-కేంద్రీకృత మోసాలకు బదులుగా సైబర్ నేరగాళ్లు మొబైల్ చెల్లింపులను లక్ష్యంగా చేసుకున్నారని తెలిపింది. యూజర్ల కార్యకలాపాలను రహస్యంగా పర్యవేక్షించి సమాచారాన్ని దొంగిలించే స్పైవేర్, ఆర్థిక మోసాల కోసం ఉపయోగించే బ్యాంకింగ్ మాల్‌వేర్ పెరగడం వల్లే ఆండ్రాయిడ్ మాల్‌వేర్ దాడులు అధికమయ్యాయని నివేదిక వివరించింది.




### మూడు ప్రధాన ప్రాంతాల్లో..

ప్రపంచవ్యాప్తంగా మొబైల్ బెదిరింపులు మూడు ప్రధాన ప్రాంతాల్లో అధికంగా కేంద్రీకృతమై ఉన్నాయని నివేదిక వివరించింది. ఇందులో 26% వాటాతో అత్యధిక కార్యకలాపాలు భారత్‌లో జరుగుతున్నాయి. అంతక్రితం సంవత్సరంతో పోలిస్తే మొబైల్ బెదిరింపు దాడులు భారత్‌లో 38% ఎక్కువయ్యాయి. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) దాడులకు అమెరికా కేంద్రంగా ఉంది. ఐఓటీ ఆధారిత మాల్‌వేర్ కార్యకలాపాల్లో అమెరికా ఏకంగా 54% వాటా కలిగి ఉంది. 15% వాటాతో ఆ తర్వాతి స్థానంలో హాంకాంగ్ నిలిచింది.

### గిట్టుబాటయ్యే రంగాలపై..

గరిష్ట ప్రభావాన్ని అంటే అధిక ఆదాయం వచ్చే రంగాల వైపు దాడులు చేసేందుకే సైబర్ నేరస్తులు మొగ్గుచూపుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఇంధన రంగంలో దాడులు ఏకంగా 387% పెరిగాయి. ఇది కీలక మౌలిక సదుపాయాలకు పెరుగుతున్న ముప్పును సూచిస్తోందని నివేదిక వివరించింది. తయారీ, రవాణా రంగాలు ఐఓటీ మాల్‌వేర్ విభాగంలో అత్యంత తరచుగా సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా పెట్టుకున్న విభాగాలుగా ఉన్నాయి. మొత్తం ఐఓటీ మాల్‌వేర్ సంఘటనల్లో 40% కంటే ఎక్కువ వాటాను ఈ రెండు విభాగాలు కలిగి ఉన్నాయి.

ఆండ్రాయిడ్ వాయిడ్ మాల్‌వేర్ 16 లక్షల ఆండ్రాయిడ్ ఆధారిత టీవీ బాక్స్‌లకు సోకింది. ప్రధానంగా భారత్, బ్రెజిల్ దీని బారినపడ్డాయి. రిమోట్ యాక్సెస్ ట్రోజన్ (ఆర్ఏటీ), ఎక్స్‌నోటీస్ మాల్వేర్స్ చమురు, సహజవాయువు పరిశ్రమలో ఉద్యోగార్థులను లక్ష్యంగా చేసుకున్నాయి.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
తెలుగు దినపత్రిక
epaper: https://epaper.mahinewsindia.com



# బడిలో బోనాల సందడి!

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిన విద్యార్థులు
## పోతురాజుల విన్యాసాలతో అలరించిన చిన్నారులు



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 08: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేస్తూ గోపన్‌పల్లిలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న నియో శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన, ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ సందడితో కళకళలాడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్, కరస్పాండెంట్ ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ పద్ధతిలో పసుపు, కుంకుమ, నైవేద్యాలతో బోనాన్ని సిద్ధం చేసి అమ్మవారికి సమర్పించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతిలో దాని ప్రాధాన్యత, ఆధ్యాత్మికతతో పాటు సామాజికంగా ఈ పండుగకు ఉన్న ప్రత్యేకతను విద్యార్థులు తమ ప్రసంగాల ద్వారా వివరించారు. పండుగకు సంబంధించిన విశేషాలను తెలుసుకోవడంతో పాటు సంప్రదాయాల పట్ల తమకున్న అభిమానం, ఆసక్తిని విద్యార్థులు చాటుకున్నారు.



వేడుకల్లో సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు పోతురాజులుగా చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతురాజుల వేషధారణలో చిన్నారుల నృత్యాలు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రదర్శనలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు ఆసక్తిగా తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు చిన్ననాటి నుంచే పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం ద్వారా భావితరాలకు మన వారసత్వాన్ని చేరవేయవచ్చన్నారు. అందులో భాగంగానే పాఠశాలలో బోనాల వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి సంప్రదాయ విందులో పాల్గొని బోనాల పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ముగించారు..

# యూరోపియన్ స్మశాన వాటికకు మహర్దశ

## 100 ఏళ్ల చరిత్రను కాపాడటమే కాదు.. భవిష్యత్ తరాలకు పరిచయం చేస్తాం
## - ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్. మన్యాల శ్రీను.



విశాఖపట్నం ఆగస్టు -08 జిల్లా ఇంచార్జ్.: జగదాంబ జంక్షన్ వద్ద బ్రిటిష్ కాలం నాటి చారిత్రాత్మక యూరోపియన్ స్మశాన వాటికను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అధికారులతో, కూటమి నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పురాతన సమాధులు, పరిసర ప్రాంతాలను పరిశీలించి వాటి పరిరక్షణ, అభివృద్ధిపై అధికారులతో చర్చించారు. విశాఖ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిన ఈ చారిత్రక కట్టడాలను నిర్లక్ష్యం చేయం. పరిరక్షించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. స్మశాన వాటికలో ఆధునిక లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలను పార్కు తరహాలో సుందరీకరించి, చారిత్రక ప్రదేశంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరానికి వచ్చే ప్రజలు, పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శించి విశాఖ చరిత్రను తెలుసుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. చరిత్రను చెరిపేయడం కాదు.. చరిత్రను కాపాడి, ప్రజలకు చాటి చెప్పడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి కి వైకుంఠ రథం అందించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి...



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వితరణ...

జగిత్యాల జిల్లా, ఆగస్టు 08, రిపోర్టర్: మరణించిన వ్యక్తుల పార్థివదేహాలను వైకుంఠధామం, స్మశాన వాటికల వరకు తీసుకెళ్లడానికి వీలుగా చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి అతని సోదరులు గొల్లపల్లికి రూపాయలు మూడు లక్షలతో తయారుచేసిన స్టీల్ వైకుంఠ రథాన్ని అందించారు. శనివారం గ్రామపంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, కుల పెద్దల సమక్షంలో ప్రారంభోత్సవాన్ని చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గొల్లపల్లిలో మరణించిన వ్యక్తులను వైకుంఠధామాలు వరకు తీసుకెళ్లడానికి సుమారుగా రెండు కిలోమీటర్లకు పైగా దూరం ఉంటుందని మృతదేహాలను వైకుంఠధామం వరకు తీసుకెళ్లడానికి ఆయా కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వైకుంఠ రథం తెప్పించడానికి సుమారుగా రూపాయలు మూడు నుంచి ఐదు వేల వరకు ఖర్చు అవుతుందని వివరించారు. మరణించిన వారి పార్థివదేహాల అంతిమయాత్రను సురక్షితంగా వైకుంఠ దామం వరకు చేర్చడానికి ఈ వైకుంఠ రథం గొల్లపల్లికి ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ ఇబ్బందులను గుర్తించిన గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ రెడ్డి సంఘం అధ్యక్షులు పీసు తిరుపతిరెడ్డి రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి వైకుంఠ రథం అవసరాలను వారికి వివరించారు. మరణించిన వారి తల్లిదండ్రులు గడ్డం చంద్రకళ, రాజారెడ్డి ల జ్ఞాపకార్థం వారి కుమారులైన చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పి రాజా రవీందర్ రెడ్డి, రమేష్ రెడ్డిల ఆర్థిక సహాయంతో రూపాయలు మూడు లక్షల వ్యాయంతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని ప్రారంభించి పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీకి ప్రజల అవసరాల కోసం అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కుల సంఘాల నాయకులు ముస్కు లింగారెడ్డి, భూమయ్య, రమేష్, వెంకటరమణ, లింగారెడ్డి ,సంపత్, సత్యనారాయణ, కొమురయ్య, రత్నం , వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన హరీష్‌కు ఘన సన్మానం...



జగిత్యాల జిల్లా, ఆగస్టు 08,: తెలంగాణ పోలీసు శాఖ నేర పరిశోధన విభాగం ఫోరెన్సిక్ ల్యాబ్ లో (టీజీఎఫ్ఎస్ఎల్)లో శాస్త్రీయ అధికారిగా ఎంపికైన గొల్లపల్లి మండలం కేంద్రానికి చెందిన డా. చెవులమద్ది హరీష్‌ను పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అంకం రవి మాట్లాడుతూ నేటి యువత డా. హరీష్‌ను స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, హరీష్ సాధించిన విజయం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి అంకం సతీష్, ఉపాధ్యక్షులు ఎనగందుల సాయికృష్ణ,పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి (బట్టల), సహాయ కార్యదర్శి చౌటపెల్లి రఘునందం, చౌటపెల్లి తిరుపతి, ఎల్లె రాజు, యూత్ సభ్యులు అంకం గణేష్, అంకం రాజు,అంకం అరుణ్,చౌటపెల్లి రమేష్,ఆడెపు సంజీవ్, అడ్వకేట్ చిర్ర దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ, పునరావాసానికి నిధుల కొరత రానివ్వం

## రూ.5 వేల కోట్ల విడుదలకు లైన్ క్లియర్
## ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల.. త్వరలో మరో రూ.3 వేల కోట్లు
## అనుమతుల పేరుతో పనులు ఆగొద్దు..
## కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు
## మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులు వెంటనే పునఃప్రారంభించాలి
## పత్తిపాక డీపీఆర్ ఆగస్టు నెలాఖరులోగా సిద్ధం
## 96 శాతం పూర్తయిన రోళ్లవాగుకు అటవీ అనుమతులు వేగవంతం చేయాలి
## మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



జగిత్యాల జిల్లా,ఆగస్టు08, రిపోర్టర్; రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ (ఎల్ ఏ ), పునరావాసం--పునర్నిర్మాణం (అర్ డఅర్) కోసం ప్రాధాన్యత ప్రాతిపదికన రూ.5 వేల కోట్లు సమకూర్చేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.ఇందులో ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదలయ్యాయని, మిగిలిన రూ.3 వేల కోట్ల విడుదల ప్రక్రియలో ఉందని తెలిపారు. నిధుల కొరత కారణంగా పూర్తికి చేరువలో ఉన్న ఏ సాగునీటి ప్రాజెక్టు కూడా నిలిచిపోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టులపై శనివారం నిర్వహించిన సమగ్ర సమీక్షలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, నాలుగు జిల్లాల కలెక్టర్లు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.



### భూసేకరణకు నిధులు అడగండి..
### ఆలస్యం చేయొద్దు

ప్రాజెక్టుల నిర్మాణంలో భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులను సాధారణ పరిపాలనా అంశాలుగా చూడకుండా అత్యంత ప్రాధాన్య అంశాలుగా తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత నిధి అవసరమో వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అవసరమైన ఆర్థిక అనుమతులు, టోకెన్లు పొందడంలో జాప్యం చేయవద్దని సూచించారు. ఇంజినీరింగ్ పనులు ఒకవైపు కొనసాగుతుండగానే సాధ్యమైన ప్రాంతాల్లో భూసేకరణ, భూయజమానులకు పరిహారం చెల్లింపు, నిర్వాసిత కుటుంబాల పునరావాస ప్రక్రియను సమాంతరంగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించిన ప్రాజెక్టులను వీలైనంత త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని ఉత్తమ్ తెలిపారు.

### మిడ్‌మానేరు ఎడమ కాలువకు మళ్లీ కదలిక...

సుమారు నాలుగున్నరేళ్లుగా నిలిచిపోయిన మిడ్‌మానేరు ఎడమ కాలువ మిగులు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. పనులకు అడ్డంకిగా మారిన భూసంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. సవరించిన అంచనాలు సిద్ధం చేయడం, భూసేకరణ, టెండర్ల ప్రక్రియ, చట్టబద్ధ అనుమతుల సాధన---ఇవన్నీ ఒకదాని తర్వాత మరొకటి కాకుండా సమాంతరంగా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ప్రక్రియల పేరుతో మరోసారి పనులు నిలిచిపోకుండా నిర్దిష్ట కాలపరిమితితో కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు.

### పత్తిపాకతో 2.40 లక్షల ఎకరాల ఆయకట్టుకు భరోసా...

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ప్రతిపాదించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఉత్తమ్ ఆదేశించారు. ఈ పథకం ద్వారా కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతోపాటు కాకతీయ ప్రధాన కాలువలో డి-83 నుంచి డి-94 వరకు ఉన్న 2.40 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ధర్మపురి, చొప్పదండి, పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. పత్తిపాక వద్ద 3 టీఎంసీలు లేదా 5 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించే రెండు ప్రత్యామ్నాయాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లైడార్ సర్వే, డేటా ప్రాసెసింగ్ ఇప్పటికే పూర్తయ్యాయని, బోర్‌హోల్ డ్రిల్లింగ్, ట్రయల్ పిట్స్, జియోటెక్నికల్ పరిశోధనలు కొనసాగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఆగస్టు నెలాఖరులోగా డీపీఆర్ సమర్పిస్తామని తెలిపారు.

### రోళ్లవాగు 96 శాతం పూర్తి...

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టుపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఇప్పటికే ప్రాజెక్టు పనులు 96 శాతం పూర్తయ్యాయి. ప్రస్తుతం ఉన్న 0.250 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.949 టీఎంసీలకు పెంచి, స్థానిక పరీవాహక ప్రాంతం నుంచి లభించే నీటిని సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా చివరి ఆయకట్టులోని దాదాపు 15 వేల ఎకరాలకు సాగునీటి భరోసా కల్పించడం ప్రాజెక్టు లక్ష్యం.మూడు బండ్లు, సర్‌ప్లస్ వీర్, హెడ్ స్లూయిస్‌లతో సహా ప్రధాన నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. అయితే బండ్-2లో కొంత భాగం అటవీ భూమిలో ఉండటంతో మిగిలిన పనులు అటవీ అనుమతుల కోసం ఎదురుచూస్తున్నాయి. ప్రత్యామ్నాయ అటవీకరణకు అవసరమైన భూమిని ఇప్పటికే గుర్తించడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన మిటిగేషన్ ప్లాన్‌కు ఆమోదం లభించినట్లు అధికారులు వివరించారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

### ప్రతి సమస్యకు 'యాక్షన్ పాయింట్'...

ప్రాజెక్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ, పర్యావరణ అనుమతులపై ప్రత్యేక జాబితా సిద్ధం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. ఏ ప్రాజెక్టులో ఏ సమస్య ఉంది? దాని పరిష్కారానికి ఎంత నిధి అవసరం? ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? అనే అంశాలన్నింటినీ స్పష్టంగా నమోదు చేయాలని చెప్పారు.సమీక్షలో ప్రజాప్రతినిధులు ప్రస్తావించిన ప్రతి సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని, తదుపరి సమావేశం నాటికి వాటిపై తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు."భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ లేదా అటవీ అనుమతుల కారణంగా ఏ సాగునీటి ప్రాజెక్టు నిలిచిపోయినా వెంటనే ప్రతిపాదనలు పంపండి. నిధులకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుంది. ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు మరింత ఆలస్యం లేకుండా నీరు అందించడమే మా లక్ష్యం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.సమీక్షలో నాలుగు జిల్లాల కలెక్టర్లతో పాటు ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) ఓ.వి. రమేష్‌బాబు, నీటిపారుదల శాఖ జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత అవినీతి అరాచక కమిషనర్ తేజ్ భరత్ ను సాగనంపిన కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు

## జనసేన మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్.




శాఖపట్నం, ఆగస్టు -08 జిల్లా ఇంచార్జ్.: పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ (వి.ఎం.ఆర్.డీ.ఏ) పరువు తీసిన కమిషనర్ తేజ్ భరత్ పై బదిలీ వేటు వేయటం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంది. కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి అక్రమాలకు తావులేదని ఈ చర్య ద్వారా ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. కోట్ల రూపాయల అవినీతి అక్రమాలతో వి.ఎం.ఆర్.డి.ఏ పరువు తీసిన తేజ్ భరత్ ను పోస్టింగ్ లేకుండా బదిలీ చేయడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఐటీ పెట్టుబడుల శాఖ మంత్రి నారా లోకేష్ లు స్పష్టమైన సందేశాన్ని విశాఖ వాసులకి, సంస్థ ఉద్యోగులు కి ఇచ్చారు. అవినీతి అక్రమాలపై తక్షణమే స్పందించిన వారందరికీ విశాఖ వాసుల తరఫున కృతజ్ఞతలు. కమిషనర్ గా పనిచేసిన తేజ్ భరత్ తో పాటు ఆయన బృందం ప్రశాంతమైన విశాఖలో అలజడిని అల్లకల్లోలాని సృష్టించింది. తేజ్ భరత్ బూతులు తిట్లు భరించలేక, ఆయన చెప్పిన విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడలేక ఎంతోమంది నిజాయితీపరులైన అధికారులు వి.ఎం.ఆర్.డి.ఏ నుండి వీడి వెళ్లిపోయారు. వీటన్నిటిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించి తేజ్ భరత్ కు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా వీఎంఆర్డీఏలో సృష్టించిన కొత్త పోస్టులను తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తేజ్ భరత్ కమిషనర్ గా తన సొంత రాజ్యాంగాన్ని వీఎంఆర్డీఏలు అమలుపరిచారు. నిబంధనలోనూ పాటించకుండా ఇష్టానుసారం వ్యవహరించారు. బోర్డు సమావేశాలలో చాలా అతిగా ప్రవర్తించారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఆయన సారథ్యంలో బోర్డు లో తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపి లోటుపాట్లపై దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆయన చర్యల కారణంగా సంస్థకు వందల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున అటువంటి నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి. తేజ్ భరత్ తాను ఉండే క్యాంప్ ఆఫీసులో నిబంధనలకు విరుద్ధంగా 53 లక్షల రూపాయలతో హోమ్ థియేటర్, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయించారు. దీనికోసం ప్రత్యేకంగా టెండర్ పిలిచారు. అంతటితో ఆగకుండా తన పిల్లల ఆటల కోసం మరో అరకోట రూపాయలతో ట్రీ హౌస్ సెట్ నిర్మాణాలను ప్రారంభింపజేశారు. ఇవన్నీ నిబంధనలకు విరుద్ధంగానే జరిగాయి. నెలకు లక్షన్నర రూపాయల జీతంతో పని చేసే ఒక అధికారి తన విలాసాలకు ఇంటిపై కోటి రూపాయలకు పైగా ఖర్చు చేయటం నిబంధనలకు విరుద్ధమే. దీనిపైన ప్రభుత్వం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. మెయింటినెన్స్ టెండర్ల విలువ కోటిన్నర రూపాయలు కాగా తేజ్ భరత బృందం అవినీతి కోసం లంచాల కోసం వాటి విలువను నాలుగున్నర కోట్లకు పెంచింది. తక్షణమే వాటిని రద్దుచేసి పారదర్శకంగా కొత్త టెండర్లు పిలవాలని జనసేన మాజీ కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కోరారు. ఐదు లక్షల రూపాయలు లోపు పనులను నామినేషన్ పేరిట పెద్ద ఎత్తున తనవారికి తేజ్ అప్పగించిన విధానం పైన విచారణ జరపాల్సిన అవసరం ఉంది. కొందరు కాంట్రాక్టర్లను తాను ఎంపిక చేసిన క్రైస్తవ చర్చి లకు పంపించి డొనేషన్ ఇవ్వాల్సిందిగా తేజ్ భరత్ ఒత్తిడి చేశారని ఆరోపణలపైన ప్రభుత్వం దృష్టి సారించాలి. భోగాపురంవిమానాశ్రయానికి దారి తీసే మాస్టర్ ప్లాన్ రహదారుల లైటింగ్ పేరిట తేజ భరత్ హయాంలో 10 కోట్ల రూపాయల కుంభకోణానికి తెరలేచింది. దీనిపై లిఖితపూర్వకంగా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో ఆ టెండర్లను రద్దు చేసి ఐదు కోట్ల రూపాయలతో కొత్త టెండర్లను పిలిచారు. అయితే తేజ్ భరత బృందం పాతవారితో కుమ్మక్కై కోర్టులో కేసులు వేయిస్తూ ఈ ప్రాజెక్టు ముందుకు సాగకుండా అడ్డుకునే ప్రయత్నం చేసింది. అయితే రాష్ట్ర హైకోర్టులో కూడా తేజ్ భరత్ బృందానికి చుక్క ఎదురయింది. ఇప్పుడు తక్షణమే చేసుకొని గడువులోగా కొత్త టెండర్లను ఆమోదింపజేసి భోగాపురం విమానాశ్రయం లో కార్యకలాపాలు ప్రారంభమయ్యే నాటికి మాస్టర్ ప్లాన్ రహదారులలో లైటింగులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వీఎంఆర్డీఏ సంస్థకు ఆదాయం పన్ను సేకరించి వచ్చిన 223 కోట్ల నిధులను నిబంధనలకు విరుద్ధంగా తేజ్ భరత్ ప్రైవేటు బ్యాంకులో డిపాజిట్ చేయించారు. సంస్థ పరిధిలో లేని రాజమండ్రి కోటక్ మహేంద్ర ప్రైవేట్ బ్యాంకులో 75 కోట్లు వేయడాన్ని వెలుగులోకి తీసుకు వచ్చిన తర్వాత దానిని అక్కడ నుంచి విశాఖకు తరలించారు. ఈ వ్యవహారంలో బదిలీ అయ్యే ముందు తేజ్ భరత్ సంస్థ చీఫ్ అకౌంట్ ఆఫీసర్ హరిప్రసాద్ ను సరెండర్ చేశారు. తేజ్ భరత్ హరి ప్రసాద్ తో పాటు ఈ వ్యవహారంలో మరికొందరు ప్రమేయం కూడా ఉన్నందున ప్రభుత్వం దీనిపై తక్షణమే విచారణ కమిటీని నియమించాలి. ప్రభుత్వ అనుమతి లేకుండా 120 కోట్లు ఫిక్స్ డిపాజిట్లను కరిగించేసారు. ఎఫ్.డి లు కరిగించే ప్రయత్నాలు చేయకుండా నిలువరించాలి. వి.ఎం.ఆర్.డి.ఏ లో కమిషనర్ తర్వాత అత్యంత కీలకమైన పదవి కార్యదర్శిది. అయితే తేజ్ భరత్ ఆయన బృందం ప్రస్తుత కార్యదర్శిని డమ్మీగా మార్చేసి ఆయన అధికారాలన్నీ మిగిలిన వారికి బదిలీ చేశారు. అడిషనల్ కమిషనర్, అడిషనల్ సెక్రటరీ, ఓ.ఎస్.డి లకు ఆయన అధికారాలను బదిలీ చేశారు. వీఎంఆర్డీఏ నిబంధనలకు విరుద్ధంగా తేజ్ భరత్ సొంత రాజ్యాంగం ఇప్పటివరకు నడిచింది. వీటన్నింటిపై ప్రభుత్వం దృష్టి సారించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. స్కాట్లాండ్ సెక్యూరిటీ సర్వీసెస్ అనే సంస్థ 10-12 సంవత్సరాలుగా వీఎమ్ఆర్డీఏలో మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీగా పని చేస్తుంది. పలు ప్రాజెక్టుల్లో సెక్యూరిటీ సిబ్బందితోపాటు గార్డినర్లు సహాయకులు వంటి వారు ఈ సంస్థ ద్వారా పనిచేస్తున్నారు. అయితే విచిత్రంగా గత ఆరు సంవత్సరాలుగా ఈ సంస్థ సేవలను కొనసాగించేందుకు అసలు టెండర్లే పిలవలేదు. ఈ సంస్థ కార్యకలాపాలను వెంటనే ఉపసంహరింపజేసి తక్షణమే కొత్త టెండర్లు పిలవాలి. ఈ సంస్థ పేరిట ఈ రెండు సంవత్సరాలలో పెద్ద సంఖ్యలో అక్రమంగా నియమించిన ఉద్యోగులను తొలగించాలి. ఐటీ సేవలకు నాలుగు లక్షల సరిపోవా అత్యంత నిజాయితీపరుడైన అధికారిగా పేరుపొందిన విశ్వనాథన్ కమిషనర్ గా ఉండగా నెలకు నాలుగు లక్షల రూపాయలతో ఐటీ విభాగం సమర్థవంతంగా సేవలందించింది. తేజ్ భరత్ కమిషనర్ గా వచ్చిన తర్వాత ఆ ఖర్చును కోట్ల రూపాయల్లోకి తీసుకువెళ్లారు. ఒక సంస్థకు మొబైలేషన్ అడ్వాన్స్ కూడా ఇచ్చి కేవలం న్యాయవిభాగం యాప్ కోసం 53 లక్షల రూపాయలను వెచ్చించారు. సంస్థ కోసం అంటూ 13 కు పైగా కొత్త యాప్లను తయారు చేయించారు. వీటన్నిటి కారణంగా సంస్థ పై కోట్ల రూపాయల భారం పడుతుంది. వీటన్నింటినీ రద్దుచేసి గతంలో మాదిరిగా నాలుగు లక్షల రూపాయలతో ఐటీ విభాగం ద్వారా సేవలందించే ఏర్పాటు చేయాలి. కే.పి.ఎం.జి అనే కన్సల్టెన్సీ సంస్థకు తేజ్ భరత్ నెలకు 30 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ఓ అవినీతి ఒప్పందం కుదుర్చుకున్నారు. తక్షణమే దానిని రద్దు చేయాల్సిన అవసరం ఉంది. సంస్థలో నిష్ణాతులైన ఎందరో అధికారులు ఉండగా కేవలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడానికి నెలకు 30 లక్షల రూపాయలను వెచ్చించటం అవివేకమే అవుతుంది.

# లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సాంకేతికతలో మహిళల ప్రతిభ - ఆవిష్కరణలతో ఉజ్వల భవిష్యత్తు




విశాఖపట్నం ఆగస్టు -08 జిల్లా ఇంచార్జ్.: డా. లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో వైభవంగా ఉమెన్ హు మాస్టర్ 2026" జాతీయ స్థాయి హ్యాకథాన్. మహిళా విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి హ్యాకథాన్ 2026" సౌత్ జోన్ రౌండ్‌కు విశాఖపట్నంలోని డా. లంకపల్లి బుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (అటానమస్) విజయవంతంగా ఆతిథ్యమిచ్చింది. ఆస్పైర్ ఫర్ హర్ సంస్థ,లాజిటెక్ మరియు ప్రజ్ఞ రిసోర్స్ పివిటి ఎల్ టి డి భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న ఈ ప్రతిష్టాత్మక హ్యాకథాన్‌కు విశాఖపట్నంలో విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య కాలేజ్, శ్రీ విష్ణు ఉమెన్స్ కాలేజ్, గాయత్రి కాలేజ్, ఆంధ్ర యూనివర్సిటీ, గీతం, కేఎల్ యూనివర్సిటీ, శ్రీ వాసవి ఇంజనీరింగ్ కాలేజ్ మరియు విజ్ఞాన్ వంటి ప్రముఖ విద్యాసంస్థల నుండి వందలాది మంది మహిళా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉదయం 8:00 నుండి సాయంత్రం 5:30 వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రయత్నం ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా హ్యాకథాన్‌గా నిలిచి గిన్నిస్ రికార్డు సాధించే అధికారిక ప్రయత్నంలో ఈ కార్యక్రమం ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ?ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణలు: విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం, ఏ ఐ, మరియు ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ద్వారా సమాజంలో ఎదురయ్యే పలు సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారాలను ప్రదర్శించారు. పరిశ్రమ నిపుణుల మార్గదర్శకత్వంలో మెంటర్షిప్ ఆన్‌సైట్ ఎం సి క్యూ లు మరియు జ్యూరీ ప్రజెంటేషన్లు నిర్వహించారు. కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డా. జి. మధు కుమార్, ప్రిన్సిపాల్ డా. డి.కె. ఛౌదరి మాట్లాడుతూ.. మహిళలకు సాంకేతిక, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడంలో ఇలాంటి వేదికలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.?స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఎస్ డి సి కోఆర్డినేటర్ వై. డి. భుజంగరావు నాయకత్వంలో ఎస్ డి సి బృందం ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించింది. ఈ కార్యక్రమంలో ఆస్పిర్ రిప్రజెంటివ్ అనురాధ శ్రీనివాసన్ మరియు కిరణ్ సీఈఓ ఆఫ్ ఫిలిచ్వల్ యాప్ మొదలైన వారు పాల్గొన్నారు. ఈ జోనల్ రౌండ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులు చెన్నైలోని లాజిటెక్ ప్రధాన కార్యాలయంలో జరిగే గ్రాండ్ ఫినాలేకు ఎంపికవుతారు. ?విజేత ?1,00,000/- నగదు బహుమతి

?మొదటి రన్నర్-అప్?75,000/- నగదు బహుమతి

?రెండవ రన్నర్-అప్ ?50,000/- నగదు బహుమతి

వీటితో పాటు విజేతలకు సర్టిఫికెట్లు మరియు లైవ్ ప్రాజెక్ట్/కెరీర్ ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందించబడతాయి.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 08 : ఆగస్టు 9 న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వుల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ చిత్తూరు వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఆదివారం ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో ఉన్న సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, జిల్లాలోని గిరిజన ప్రజలు అందరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మీకోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 8:: మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఆగస్టు నెల 10 వ తేదీన సోమవారం, చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు వా= పురం ఎంపీడీవో కలెక్టర్ కార్యాలయం నందు ఉదయం 9 .30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

## పాత నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు



చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం ఆగస్టు 8.: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని పాత నేరస్తులు రౌడీ షీటర్లకు ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు కానీ, నేరాలకు గాని పాల్గొనకుండా ఉండాలని తీవ్రంగా వారికి హెచ్చరికలు జారీ చేశారు. తిరిగి మరల అదే నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో రైటర్ రెడ్డప్ప పాల్గొన్నారు

# ఒంగోలు సుందరీకరణపై కలెక్టర్ దృష్టి....

**నగరంలో విస్తృతంగా పర్యటించిన రాజాబాబు**



ఒంగోలు, మహి న్యూస్, ఆగస్టు 8 : ఒంగోలు నగర సుందరీకరణపై కలెక్టర్ మరియు కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ.పి. రాజాబాబు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం ఆయన నగరంలో విస్తృతంగా పర్యటించి సుందరీ కరణ, అభివృద్ధిపరంగా చేపట్టాల్సిన చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి వచ్చే నెలాఖరుకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నగరంలోకి ప్రవేశించే ప్రధాన మార్గాలలో స్వాగత ఆర్చీలు, కూడళ్లలో ప్రముఖుల విగ్రహాలు, ఒంగోలు నగర చారిత్రక నేపథ్యం – విశిష్టతను తెలిపేలా పెయింటింగ్, పచ్చదనం పెంపు, ఆర్ట్ గ్యాలరీలు, ప్రముఖుల చిత్రాలతో ఫేమ్ వాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామన్నారు. ఒంగోలు ఎంపీ, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని ఈ ప్రణాళికను మూడు రోజుల్లో విడుదల చేస్తామన్నారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లా పరిపాలనా కేంద్రమైన ప్రకాశం భవనంలో కూడా అవసరమైన మరమ్మతులు చేపట్టామన్నారు. ఒంగోలు చరిత్రలో చిరస్థాయిలో నిలిచేలా ఈ మొత్తం కార్యక్రమాలు నిర్వహించడంపై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపల్ ఇంజనీర్ యెషయా, ఇతర అధికారులు ఉన్నారు.

# ఈ నెల 10 న ప్రభుత్వ ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 08: కాకినాడ ప్రభుత్వ ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం డిప్లొమా ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ కోర్సులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 10-08-2026న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు వి. విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ - 2026లో అర్హత సాధించిన అభ్యర్థులతో పాటు పాలిసెట్ పరీక్ష రాయకపోయినా పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 10-08-2026 (సోమవారం) ఉదయం 11:00 గంటల లోపు తమ దరఖాస్తుల ను సమర్పించాలని,అదే రోజు ఉదయం 11:00 గంటల నుండి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియజేశారు. దరఖాస్తుదారులు తమ పాలిసెట్ - 2026 ర్యాంక్ కార్డ్, హాల్ టికెట్, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు,10వ తరగతి మార్కుల జాబితా/పాస్ సర్టిఫికెట్, టీసీ, మరియు కుల ధృవీకరణ పత్రాల జిరాక్స్ ప్రతిరూపాలను 2 సెట్లు జతచేసి అందజేయాల్సి ఉంటుంది. కౌన్సిలింగ్ సమయానికి విద్యార్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని స్పష్టం చేశారు.

**ఫీజు వివరాలు:**

పాలిసెట్ ఎంట్రన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఫీజు ఓసీ/బీసీ లకి ?700/-, ఎస్టీ/ఎస్సీ లకి ?250/- గా నిర్ణయించారు. పాలిసెట్ ఎంట్రన్స్‌లో ఉత్తీర్ణత సాధించని లేదా పాలిసెట్ రాయని విద్యార్థులకు కౌన్సిలింగ్ ఫీజు ఓసీ/బీసీ లకి ?1100/-, ఎస్టీ/ఎస్సీ లకి ?350/- గా ఉంటుంది. అన్ని వర్గాల విద్యార్థులకు కాలేజీ ఫీజు ?4,700/- గా నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

# కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల అభ్యర్థులకు ధృవపత్రాల పరిశీలన

శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 08; శ్రీకాకుళం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన ప్రిన్సిపల్, సి.ఆర్.టి. మరియు పి.జి.టి. పోస్టుల భర్తీకి సంబంధించి సబ్జెక్టుల వారీగా 1:3 నిష్పత్తిలో రూపొందించిన తాత్కాలిక మెరిట్ జాబితాలోని అభ్యర్థులకు ఈ నెల 7న ధృవపత్రాల పరిశీలన నిర్వహించడమైనదని సమగ్ర శిక్ష ఈ.సి. పీ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, ప్రిన్సిపల్, సి.ఆర్.టి. మ్యాథ్స్ మరియు పి.జి.టి. ఫిజిక్స్ పోస్టులకు తగినంత మంది అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో, తదుపరి మెరిట్ క్రమంలో ఉన్న అభ్యర్థులతో 1:10 నిష్పత్తిలో తాత్కాలిక మెరిట్ జాబితాలను రూపొందించి, జిల్లా విద్యాశాఖ అధికారిక వెబ్సైట్ https://sites.google.com/site/deosklorg/ లో అందుబాటులో ఉంచడమైనదని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 11 న ఉదయం 10:00 గంటలకు జిల్లా ప్రాజెక్టు కార్యాలయం, సమగ్ర శిక్షా, ఇందిరానగర్ కాలనీ ఎక్స్టెన్షన్, ఎస్బీఐ రామలక్ష్మణ బ్రాంచ్ వెనుక హాజరు కావాలని తెలిపారు. తాత్కాలిక మెరిట్ జాబితాలోని అభ్యర్థులు తమ అన్ని ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా తీసుకురావాలనీ , నిర్ణీత తేదీ మరియు సమయానికి అవసరమైన ధృవపత్రాలతో హాజరుకాని అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని తదుపరి పరిశీలనకు పరిగణించబడదని స్పష్టం చేశారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 8: జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, క్రమబద్ధంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శారదాదేవి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఇతర జిల్లా అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్షించారు. వివిధ శాఖలకు అప్పగించిన బాధ్యతలు, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లు, ఇంకా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సమయం తక్కువగా ఉన్నందున ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను వెంటనే చేపట్టి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని, కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి సమన్వయ లోపం చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. జెండా ఆవిష్కరణ, సెరిమోనియల్ పరేడ్, గార్డ్ ఆఫ్ హానర్, డ్రోన్ పర్యవేక్షణ, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పోలీస్ శాఖ సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తమ తమ శాఖల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వేదిక ఏర్పాటు, డెకరేషన్, తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాళ్లు, శకటాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, పరిశ్రమలు, ప్రాథమిక రంగం తదితర ముఖ్య శాఖలకు సంబంధించిన శకటాలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం/ప్రదర్శన నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. పతాకాలు, ఫ్లాగ్ పోల్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఐటీ సంబంధిత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖతో సమన్వయం చేసుకుని మీడియా కవరేజ్, సమాచార ప్రసారం, కార్యక్రమ వివరాల అందజేత తదితర ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం ఫొటోగ్రఫీ, సర్టిఫికెట్ల పంపిణీ తదితర అంశాలను కూడా సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి, 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ పరేడ్‌లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ, పరేడ్ గ్రౌండ్ సిద్ధం చేయడం, వాహనాల ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, డ్రోన్ పర్యవేక్షణ, గార్డ్ ఆఫ్ హానర్ తదితర ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన లాజిస్టిక్ ఏర్పాట్లను కూడా గతంలో అనుసరించిన విధానానికి అనుగుణంగా పూర్తి చేస్తామని తెలిపారు. అదనపు ఎస్పీ (ఏఆర్) ఆధ్వర్యంలో సంబంధిత ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, జిల్లా రెవెన్యూ అధికారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో ఆర్అండ్‌బీ, తుడా, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ఆరోగ్య శాఖ, విద్య, ఫైర్, రవాణా, విద్యుత్, ఐడపీఆర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వాకాడులో విరుద్ధంగా ఉద్యోగ నిబంధనలు

**ఒకే చోట సుదీర్ఘకాలంగా 'విజయమ్మ' తిష్ఠ.**

**బదిలీల నిబంధనలులో అదృశ్య హస్తాలు**

**ఉద్యోగ వర్గాల్లో పెద్ద ఎత్తున నడుస్తున్న చర్చ.**




వాకాడు, ఆగష్టు 8, మహి న్యూస్: వాకాడు మండల ఎంపీడీవో కార్యాలయ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న తిరుమూరు విజయమ్మ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకే ప్రాంతంలో, ఒకే హోదాలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నారనే ఆరోపణలపై ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**ఒక్కరికే ఈ వెసులుబాటు ఎలా సాధ్యం.**

ప్రభుత్వ ఉద్యోగులకు కాలానుగుణంగా బదిలీలు, పోస్టింగ్‌ల మార్పులు సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగం. అయితే వాకాడు మండలంలో విజయమ్మ సుదీర్ఘకాలంగా ఒకే విధమైన బాధ్యతల్లో కొనసాగుతున్నారనే ప్రచారం నేపథ్యంలో బదిలీ నిబంధనలు ఆమెకు వర్తించవా, ఇంతకాలం ఒకే చోట కొనసాగడానికి కారణమేంటి అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. సాధారణ బదిలీల చేత దూర ప్రాంతాలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్న అనేక మంది ఉద్యోగులు ఈ పరిణామంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

**రాజకీయ అండదండలా, అధికారుల ఆశీస్సులా..**

విజయమ్మకు ఒకే ప్రాంతంలో సుదీర్ఘకాలం కొనసాగేందుకు ఎవరి సహకారం ఉందనే అంశంపై ఉద్యోగ వర్గాల్లో భారీగా సంభాషణ జరుగుతోంది. ఆమె కొనసాగింపుకు సంబంధించిన ఉత్తర్వులు, బదిలీ వివరాలు, పోస్టింగ్ చరిత్ర, ఉన్నతాధికారుల అనుమతులు తదితర అంశాలను బహిర్గతం చేస్తే అసలు విషయం తేలిపోతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆరోపణలకు అధికారికంగా ఆధారాలు వెల్లడికావాల్సి ఉంది. అందుకే అనుమానాలకు తెరదించేందుకు సమగ్ర విచారణే మార్గమని ఉద్యోగ సంఘాలు పేర్కొంటున్నట్లు సమాచారం.

**వెంటనే బదిలీల రికార్డులు బయటపెట్టాలి.**

విజయమ్మ గతంలో ఎక్కడెక్కడ పనిచేశారు, ఏ తేదీ నుంచి ఏ తేదీ వరకు ఏ హోదాలో ఉన్నారు, ఏ ఉత్తర్వుల ఆధారంగా వాకాడులో కొనసాగుతున్నారు, మధ్యలో బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయా, వాటిని అమలు చేశారా, లేక మినహాయింపు ఉత్తర్వులు ఏమైనా ఉన్నాయా వంటి ప్రశ్నలకు అధికారిక రికార్డులే సమాధానం చెప్పాల్సి ఉంది. అందువల్ల గత కొన్నేళ్లకు సంబంధించిన పోస్టింగ్, బదిలీ, రిలీవింగ్, జాయినింగ్, పేరోల్, సర్వీస్ రికార్డులు పరిశీలించాలని ఉద్యోగ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

**తిరుపతి జిల్లా కలెక్టర్ స్పందించాల్సిందే.**

వాకాడు మండలంలో ఉపాధి హామీ అమలుకు సంబంధించిన వ్యవహారాలపై ఇప్పటికే పలు ప్రశ్నలు, ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, సుదీర్ఘకాలంగా ఒకే హోదాలో కొనసాగుతున్న ఉద్యోగి వ్యవహారంపై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. కలెక్టర్ స్వయంగా లేదా ఉన్నతస్థాయి అధికారులతో నిష్పాక్షిక విచారణ జరిపించి, విజయమ్మ పోస్టింగ్ చరిత్ర, బదిలీ ఉత్తర్వులు, రికార్డులను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

# నేరాల కట్టడిలో నాయుడుపేట పోలీసుల దూకుడు

**పట్టణంలో తగ్గిన నేరాలు.**

**ప్రజలలో పెరిగిన భద్రతాభావం.**

**డీఎస్పీ చెంచుబాబు, సీఐ వెంకటేశ్వర్లు పటిష్ట పర్యవేక్షణ.**




నాయుడుపేట, ఆగస్టు 8, మహి న్యూస్: తిరుపతి జిల్లా, నాయుడుపేట పట్టణంలో నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గతంతో పోలిస్తే నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో పట్టణ ప్రజల్లో భద్రతా భావన పెరుగుతోంది. పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండటం, అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టడం, సమస్యాత్మక ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేయడం వంటి చర్యలు నేరాల నియంత్రణకు దోహదపడుతున్నాయి. నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పోలీసు సిబ్బందికి ఎప్పటికప్పుడు సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై ముందస్తు సమాచారం సేకరించడం, అనుమానితుల కదలికలను పరిశీలించడం, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను పటిష్టం చేయడం వంటి చర్యలతో నేరాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

**సమన్వయంతో పోలీసులు ముందుకు..**

పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి స్పందించడం, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచడం, నేరాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం వంటి అంశాల్లో పోలీసు యంత్రాంగం చురుగ్గా వ్యవహరిస్తోందని పేర్కొంటున్నారు. నేరాల నియంత్రణలో పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత కీలకమని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండటం ద్వారా నేరాల నియంత్రణలో ప్రజలు భాగస్వాములు కావచ్చని చెబుతున్నారు.

**శాంతిభద్రతల్లో అస్సలు రాజీ పడము.**

నాయుడుపేట పట్టణంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సమిష్టిగా చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు స్థానికులు పేర్కొంటున్నారు.డీఎస్పీ చెంచుబాబు, సీఐ వెంకటేశ్వర్లు పటిష్ట పర్యవేక్షణకు తోడు పోలీసు సిబ్బంది నిరంతర శ్రమ ఫలితంగానే పట్టణంలో నేరాల సంఖ్య తగ్గుతోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా నిఘా, సమన్వయం కొనసాగితే నాయుడుపేట మరింత సురక్షిత పట్టణంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. అదేవిధంగా శాంతిభద్రతల విషయంలో ఎంతటివారైన రాజీ పడే ప్రసక్తే లేదని పోలీసుల సూచన.

# డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి.**

**నిరుద్యోగ భృతి మంజూరు చేయాలి.**

**నాయుడుపేటలో ముగిసిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు**



నాయుడుపేట, ఆగస్టు 8, మహి న్యూస్: డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, నియామకాల్లో జరిగిన అవినీతి, అక్రమాలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నాయుడుపేట పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు శనివారం విజయవంతంగా ముగిశాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే, సుళ్లూరుపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిలివేటి సంజీవయ్య తెలిపారు. నాయుడుపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. సుళ్లూరుపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండు మున్సిపాలిటీలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, డీఎస్సీ బాధితులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షలకు మద్దతు పలికారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి వెంటనే మంజూరు చేయాలని కోరారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం: సంజీవయ్య.**

దీక్షల ముగింపు సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలు, విద్యార్థులు, డీఎస్సీ బాధితులు, నిరుద్యోగ యువత సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఇంతటితో ఆగదన్నారు. న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు. మూడు రోజుల రిలే నిరాహార దీక్షలకు ప్రత్యక్షంగా హాజరై మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కిలివేటి సంజీవయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ ఐక్యంగా ఉద్యమాలు కొనసాగిస్తామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సూళ్ళూరుపేట నియోజకవర్గంలో ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేస్తామని హామీ ఇచ్చారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

RNI : APTEL/25/A0108 www.mahinewsindia.com epaper: https://epaper.mahinewsindia.com

# నేర నియంత్రణే లక్ష్యం.. రాత్రివేళల్లో పోలీసుల నిఘా

## కర్నూలు జిల్లాలో ముమ్మరంగా విజిబుల్ పోలీసింగ్




కర్నూలు, ఆగస్టు 08 ( మహి న్యూస్): ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కర్నూలు జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌ను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో రాత్రి వేళల్లో పోలీసులు కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. కర్నూలు నగరంలో కర్నూలు రూరల్ సీఐ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో బ్లూకోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి.




### ఏటీఎంల వద్ద గట్టి నిఘా




జిల్లాలోని ఏటీఎం కేంద్రాల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై పోలీసులు అప్రమత్తంగా ఉంటూ ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు చేపడుతున్నారు.

### ప్రమాదాల నివారణకు 'స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో'

రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా కొంతసేపు ఆగి ముఖం కడుక్కొని, పూర్తిగా అప్రమత్తమైన తర్వాతే ప్రయాణం కొనసాగించాలని సూచిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 లేదా డయల్-100కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో 'బాటిల్ బిన్స్'

## నగరంలోని 20 ప్రాంతాల్లో ఏర్పాటు..

## పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కమిషనర్ పిలుపు




కర్నూలు, ఆగస్టు 08 । మహి న్యూస్: నగరంలోని 20 బహిరంగ ప్రదేశాల్లో 'బాటిల్ బిన్స్' ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాటిల్ బిన్స్‌ను ఆయన పరిశీలించారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, నగరపాలక కార్యాలయం, బళ్లారి చౌరస్తా, కలెక్టరేట్, గుత్తి పెట్రోల్ బంక్, రాజ్ విహార్, కొండారెడ్డి బురుజు, సి.క్యాంపు సెంటర్, చెక్‌పోస్ట్ తదితర ప్రాంతాల్లో బాటిల్ బిన్స్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. వాటర్, కూల్‌డ్రింక్స్ తదితర ప్లాస్టిక్ బాటిళ్లను రహదారులపై పడేయడం వల్ల గాలికి ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలగడంతో పాటు పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఖాళీ బాటిళ్లను బాటిల్ బిన్స్‌లోనే వేయాలని, నగర స్వచ్ఛతకు సహకరించాలని కమిషనర్ కోరారు.

### అన్న క్యాంటీన్ నిర్వాహకులపై కమిషనర్ అసహనం

ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ చల్లా ఓబులేసు తనిఖీ చేశారు. భోజనశాల అపరిశుభ్రంగా ఉండటం, సిబ్బంది తరచూ శుభ్రం చేయకపోవడంపై నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేశారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో సమన్వయం చేసుకుని క్యాంటీన్ బయట, అంతర్గత ప్రదేశాల్లో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పద్ధతి మార్చుకోకపోతే విధుల నుంచి తొలగిస్తామని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, మల్లికార్జున, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు సిద్ధం

## ఆగస్టు 10న ఉదయం 9.30 గంటల నుంచి వినతుల స్వీకరణ

కర్నూలు, ఆగస్టు 08 । మహి న్యూస్ కర్నూలు: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ నెల 10వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

### అర్జీ పరిష్కారం వివరాలకు 1100కు ఫోన్

ప్రజలు సమర్పించిన అర్జీలు పరిష్కారం కాకపోయినా, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో తెలుసుకునేందుకు కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు




కర్నూలు, ఆగస్టు 08 । మహి న్యూస్: రహదారి ప్రమాదాల నియంత్రణకు ప్రతి శనివారం ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. వాహనదారులు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోలీసులు సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఓవర్ స్పీడ్, ఓవర్‌లోడ్‌తో వాహనాలు నడపకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని పోలీసులు ప్రజలకు వివరించారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.





# సున్నిపెంట ఆక్రమణలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 08:- సున్నిపెంటలోని ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌తో కలిసి సున్నిపెంటలోని ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ ల్యాండ్ అండ్ సర్వే ఎడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, సున్నిపెంట పరిధిలోని ఆక్రమణలకు సంబంధించి అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, భూ సర్వే వివరాలను ఆధారంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో కూడిన నివేదికను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆక్రమణలకు సంబంధించి ఎంతమంది ఉన్నారు, వారిలో అనుమతులు ఉన్నవారు ఎంతమంది, అనుమతులు లేకుండా ఉన్నవారు ఎంతమంది అనే వివరాలను కేటగిరీల వారీగా నమోదు చేసి నివేదిక రూపొందించాలన్నారు. అలాగే చ్యూాా, ధ్రూా కుటుంబాల సంఖ్య, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారు, పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు, గతంలో ఎవరికైనా పట్టాలు జారీ చేశారా లేదా అనే అంశాలను కూడా పరిశీలించి డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గతంలో జరిగిన పరిశీలనలు, సంబంధిత కేసులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కోర్టు కేసుల పరిధి, అందుబాటులో ఉన్న రికార్డులు, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గతంలో జరిగిన సమీక్ష సమావేశాల మేరకు చేపట్టిన డేటా సెగ్రిగేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రికార్డులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అదేవిధంగా మిగిలిన ఆక్రమణలకు సంబంధించి వాటి స్వభావం, అర్హతలు, అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిబంధనలు తదితర అంశాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరణకు (రెగ్యులరైజేషన్) అవకాశం ఉన్న అంశాలను స్పష్టంగా గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అలాగే హైకోర్టులో కొనసాగుతున్న కేసుకు సంబంధించి ప్రభుత్వం తరఫున సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్‌కు అవసరమైన వాస్తవ వివరాలను సంబంధిత రికార్డుల ఆధారంగా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, సర్వే శాఖలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైల జలాశయం నుంచి వచ్చే నీరు కేవలం తాగునీటి అవసరాలకే

నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 08:- శ్రీశైలం జలాశయం నుంచి జిల్లాకు రానున్న నీటిని కేవలం తాగునీటి అవసరాల కోసమే వినియోగించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటితో జిల్లాలోని మూడు రిజర్వాయర్లను తాగునీటి అవసరాల మేరకే నింపనున్నట్లు తెలిపారు. ప్రస్తుత జలాశయాల్లోని నీటి నిల్వలు, అందుబాటులో ఉన్న నీటి పరిమాణాన్ని దృష్టిలో ఉంచుకుని సాగునీటికి లేదా పంటలకు నీటిని అందించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రస్తుత నీటి లభ్యతను రైతులు, ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, పంటల మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తక్కువ నీటి లభ్యత పరిస్థితుల్లో రైతులను ప్రకృతి వ్యవసాయం, PMDS (Pre-Monsoon Dry Sowing) వైపు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ప్రాంతానికి అనుకూలమైన పంటల ఎంపికపై రైతులకు శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సహకారం అందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

### 'రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' ద్వారా అవగాహన

'రైతన్నా నీకోసం - ఎల్‌నినో కాంబ్యాట్' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, నీటి పొదుపు, తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగుపై ప్రతి రైతుకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాలు, వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా నిరంతరం సలహాలు, సూచనలు అందించాలన్నారు. జిల్లాలోని ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీశైలం నుంచి వచ్చే నీటిని సాగునీటికి కాకుండా కేవలం తాగునీటి అవసరాలకే వినియోగించనున్నందున ప్రజలు, రైతులు నీటిని పొదుపుగా వినియోగించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో నీటి నిర్వహణ చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# గిరిజన పాఠశాలలు, గ్రామాల్లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 08:- ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 09వ తేదీన నంద్యాల జిల్లాలోని అన్ని గిరిజన పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో పండుగ వాతావరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జూమ్ సమావేశం నిర్వహించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, వసతి గృహాల వార్డెన్లకు పలు సూచనలు చేశారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచార వ్యవహారాలు, జీవన విధానం ప్రతిబింబించేలా కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు మరియు గిరిజన గ్రామాల్లో విద్యార్థులు, యువత, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించాలని తెలిపారు. గిరిజనుల వారసత్వాన్ని, వారి ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు పరిచయం చేసే విధంగా కార్యక్రమాలు ఉండాలని పేర్కొన్నారు. అలాగే, ఆగస్టు 09న నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు నంద్యాల జిల్లా పరిధిలోని గిరిజన సంఘాల నాయకులు, ప్రతినిధులు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోరారు.

# బాలికల విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



నంద్యాల ఆగస్టు 08 (మహి న్యూస్): బాలికల విద్యాభివృద్ధి, సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఆత్మకూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం అందించిన కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు విద్యార్థినులకు ట్రంక్‌బాక్స్, ప్లేట్, గ్లాస్, బెడ్‌షీట్, కార్పెట్, టర్కీ టవల్, స్వెట్టర్, నైట్‌డ్రెస్ తదితర వస్తువులతో కూడిన కిట్లను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఎంపవర్‌మెంట్ అధికారి ఎం.వి. శివారెడ్డి అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. విద్యార్థినుల సౌకర్యార్థం తన సొంత నిధులతో మినరల్ వాటర్ సదుపాయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. తల్లిదండ్రులతో పాటు వసతి గృహానికి, శ్రీశైలం నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థినుల సంక్షేమం, భద్రత, ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు కె.సి. రాముడు, బట్టు వెంకన్న, రాజారావు, రాజు, విజయ్‌బాబు, సుధారాణి తదితరులు పాల్గొన్నారు





# తాళ్లచెరువు గ్రామ ఆర్టీసీ బస్సు రూట్‌లో కీలక మార్పులు



తాళ్లచెరువు, మహి న్యూస్ ఆగస్టు 9: గ్రామ ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాళ్లచెరువు ఎస్సీ మాదిగపల్లె మీదుగా ఆర్టీసీ బస్సు రూట్‌లో మార్పులు చేశారు. గ్రామ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, బస్సు రూట్ మార్పు కోసం "మార్పు కోసం ఒక్క అడుగు" బృందం చేసిన నిరంతర కృషి ఫలితంగా ఈ మార్పు అమల్లోకి వచ్చింది. ఆగస్టు 9 నుంచి ఉదయం 9:30 గంటల ఆర్టీసీ బస్సు అచ్చంపేట హెచ్‌పీ బంక్ రోడ్డు నుంచి తాళ్లచెరువు గ్రామంలోకి ప్రవేశించి, ఎస్సీ మాదిగపల్లె మీదుగా, చెరువు సమీపంలోని మాదిపాడు--అచ్చంపేట రహదారి, గురుకుల పాఠశాల మీదుగా సత్తెనపల్లికి వెళ్లనుంది. అదేవిధంగా రాత్రి వేళ వచ్చే బస్సులు చర్చి వద్ద ఆగనున్నాయి. తెల్లవారుజామున బయలుదేరే బస్సులు కూడా చర్చి వద్ద నుంచే ప్రారంభమవుతాయి. ఉదయం 9:30 గంటల బస్సు మాత్రమే ఎస్సీ మాదిగపల్లె మీదుగా ప్రయాణించనుంది. బస్సు రూట్ మార్పుకు సహకరించిన ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు మరియు ప్రతి ఒక్కరికీ "మార్పు కోసం ఒక్క అడుగు" బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఈ బస్సు సౌకర్యం నిరంతరంగా కొనసాగేందుకు రహదారిపై ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకోవడం గ్రామ ప్రజలందరి బాధ్యత అని, ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బృందం సభ్యులు విజ్ఞప్తి చేశారు. తాళ్లచెరువు గ్రామ అభివృద్ధి, సమానత్వం, ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులోనూ కృషి కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదర రాఘవ, దుగ్గి శ్రీనివాస్ దళపతి, మేదర అజయ్, చింతపల్లి అనిల్ కుమార్, రేపూడి అనిల్, చిలకా ప్రశాంత్, చింతపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకు చట్టాలున్నా అమలు లోపం...

## డాక్టర్ ముచ్చుకోట సురేష్ బాబు.



అనంతపురం మహి న్యూస్ ఆగస్టు 8 : అటవీ హక్కుల చట్టం 2006, 1/70 నిబంధన, పెసా, ఐదో షెడ్యూల్ వంటి రక్షణలు ఉన్నా ఆచరణలో లోటు. ఆదివాసీలకు భూమి కేవలం ఆస్తి కాదు, సంస్కృతి, జీవనోపాధి, అస్తిత్వానికి పునాది. భూమి కోల్పోతే జీవన విధానమే కోల్పోతారు. గనులు, పరిశ్రమలు, భూసేకరణ, అటవీ ప్రాజెక్టులతో సంప్రదాయ భూములు, నివాసాలు ప్రభావితమవుతున్నాయని ఆందోళన. అటవీ హక్కుల చట్టం సరిపోదు -- హక్కుల గుర్తింపు, పట్టాల జారీ, సామూహిక హక్కులు, గ్రామసభల పాత్రను సమర్థంగా అమలు చేయాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు భూమి బదలాయింపును నిషేధిస్తుంది. సర్వే, డిజిటలైజేషన్, వేగవంతమైన విచారణ అవసరం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గ్రామసభలకు నిర్ణయాధికారం ఇవ్వాలి. గ్రామసభ నిర్ణయాలకు ప్రాధాన్యం లేకుంటే పెసా లక్ష్యం నెరవేరదు. జీవో.3 ద్వారా స్థానిక గిరిజనులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉన్నా, 100% రిజర్వేషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ప్రత్యామ్నాయ విధానం అవసరం. భూమి కోల్పోయిన వారికి కేవలం పరిహారం కాకుండా స్థిర పునరావాసం, ప్రత్యామ్నాయ ఉపాధి, విద్య, ఆరోగ్యం కల్పించాలి. పారదర్శకత, బాధ్యత, స్థానిక భాగస్వామ్యం ఉంటేనే చట్టాల ఉద్దేశం ప్రజల జీవితాల్లో కనిపిస్తుంది. అభివృద్ధికి కొలమానం- చివరి వరుసలో ఉన్న ఆదివాసీ కుటుంబ జీవితం మెరుగుపడితేనే నిజమైన అభివృద్ధి. హక్కులు పుస్తకాల్లో కాదు, ఆచరణలో కనిపించాలి.





# బీసీ అధ్యయన కమిటీ నివేదికను అమలు చేయాలి

## బీసీ రక్షణ చట్టానికి రాజ్యాంగబద్ధత కల్పించాలి



విజయనగరం, మహి న్యూస్, ఆగస్టు 08: బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత కోసం ఏర్పాటు చేసిన బీసీ అధ్యయన కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని, బీసీ రక్షణ చట్టాన్ని రూపొందించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని విజయనగరం జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కులాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం బీసీ రక్షణ చట్టం, అధ్యయన కమిటీ నివేదిక అమలు అంశాలపై చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు పిల్ల విజయ్‌కుమార్, చోడి ఆదినారాయణ, రొంగల రామారావు, తురాల శ్రీను, టీవీ దుర్గారావు, దిమిలి పైడ్రాజు, కే. తిరుపతి నాయుడు, ఇప్పిలి రామారావు, బూర ఐశ్వర్య మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీల అభ్యున్నతి, రాజకీయ సాధికారత కోసం అధ్యయన కమిటీ, రక్షణ కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అయితే బీసీ అధ్యయన కమిటీ నివేదిక ఇప్పటివరకు ప్రభుత్వం గానీ, ప్రజలకు గానీ అందుబాటులోకి రాలేదని వారు తెలిపారు. నివేదిక వెల్లడించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ప్రయత్నించడం బీసీ ప్రజలకు అన్యాయం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా బీసీ అధ్యయన కమిటీ నివేదికను బహిరంగపరిచి, అందులోని సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో మంత్రులను సభ్యులుగా చేర్చి, ప్రజలు, బీసీ సంఘాలు, నాయకులు, ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించి బీసీ రక్షణ చట్టాన్ని తీసుకువస్తామని ప్రభుత్వం ప్రకటించిందని వారు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రూపొందించే బీసీ రక్షణ చట్టానికి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని కోరారు. బీసీ ప్రజలకు న్యాయం జరగాలంటే రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం, అధికారం దక్కాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు. ఎక్కడ అధికారం ఉంటుందో అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల జనాభా శాతాన్ని ప్రాతిపదికగా తీసుకుని బీసీలకు తగిన రిజర్వేషన్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లలో 56 కుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసినట్లు ప్రకటించినప్పటికీ, వాటికి ఒక్క పైసా కూడా నిధులు కేటాయించలేదని నాయకులు ఆరోపించారు. కుల కార్పొరేషన్ల ఏర్పాటుతో బీసీ ప్రజలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలగడం లేదన్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న కుల కార్పొరేషన్లను వెంటనే ప్రకటించి, వాటికి తగిన నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేపట్టాలని నాయకులు కోరారు. కులగణన ద్వారా ప్రతి కులం జనాభా శాతాన్ని స్పష్టంగా గుర్తించి, ఆ ప్రాతిపదికన రాజకీయ, సామాజిక రంగాల్లో తగిన ప్రాతినిధ్యం, వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని, అధ్యయన కమిటీ నివేదికను అమలు చేసి, బీసీ రక్షణ చట్టానికి రాజ్యాంగబద్ధత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చంటి, కొల్లేటి శ్రీను, చెలికి లక్ష్మణరావు, జి. ప్రసాద్, చెన్న బంగారురాజు, కొయ్యన సన్యాసిరావు, ఎస్. శ్రీను, ఈసరపు శేఖర్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

## జమ్మలమడుగులో మొక్కలు నాటిన ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి



కడప జిల్లా/జమ్మలమడుగు ఆగస్టు 07 (మహి న్యూస్ ): పర్యావరణ పరిరక్షణలో భాగంగా జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ముద్దనూరు రోడ్డులో ఉన్న అగ్నిమాపక కేంద్రం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం పరిసర ప్రాంతాల్లో పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో కీలకమని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. పట్టణాలు, గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక కేంద్రం పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు.



## చలివెందులలో రూ.8 లక్షలతో నిర్మించిన షెడ్డు ప్రారంభం



కడప జిల్లా/జమ్మలమడుగు, ఆగస్టు 8(మహి న్యూస్)జమ్మలమడుగు మండలం చలివెందుల గ్రామంలోని సుంకులమ్మ తల్లి దేవాలయం వద్ద దాతల సహకారంతో రూ.8 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్డును జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా షెడ్డు నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్థులు, దేవాలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ నిర్మాణం భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గిరిజన సంక్షేమ శాఖలో అవగాహన కార్యక్రమం

కడప, ఆగస్టు 8 ( మహి న్యూస్)కడప జిల్లా గిరిజనులు, గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాలు, కార్యకర్తలు, కళాశాలలు, విద్యార్థులకు తెజియజేయడం కోసం ఈ నెల 9వ తేదీ ఆదివారం ఉదయం 10.30 గంటలకు నూతన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమానికి కడప జిల్లా గిరిజనులు, గిరిజన నాయకులు, గిరిజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా సంఘాలు, కార్యకర్తలు, కళాశాలలు, విద్యార్థులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ మరియు సాధికారత అధికారి వై.ఎన్.ఆర్. కడప జిల్లా కోరారు.

## ప్రొద్దుటూరు పోతురాజు గడ్డకు 108 కలశాల జలాభిషేకం



వైయస్సార్ కడప జిల్లా, ప్రొద్దుటూరు (మహి న్యూస్, ఆగస్టు 08): కడప జిల్లా, ప్రొద్దుటూరు: శనివారం ప్రొద్దుటూరులో పోతురాజు గడ్డ వద్ద 108 కలశాల జలాభిషేక కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. బీజేపీ మహిళా నాయకురాళ్లు అఖిల, కుమారి, బొలిశెట్టి రెడ్డి ప్రసన్న నేతృత్వంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో, శివశక్తి, ఆవోపా మరియు వివిధ హిందూ సంఘాల సహకారంతో ఈ పూజలు నిర్వహించారు. స్థానిక అగస్తేశ్వర స్వామి ఆలయం నుండి మహిళలు 108 కలశాలతో వెదుర్ల బజార్‌లోని రాముల దేవాలయం, గౌరమ్మ కట్ట, అమ్మవారి శాల మీదుగా ఊరేగింపుగా పోతురాజు గడ్డకు చేరుకున్నారు. పోతురాజు గడ్డ వద్ద స్వామి వారికి 108 కలశాలతో జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి పూజ్య శివోహం మాతాజీ హాజరై ఆశీర్వచనాలు అందించారు. ప్రొద్దుటూరులో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు పండాలని, అంటువ్యాధులు రాకుండా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఓంటేరు శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు పుష్పాల శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బీజేపీ మహిళా నాయకురాళ్లు కృతజ్ఞతలు తెలిపారు.





## 42 మందికి రూ.24.54 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ




కడప జిల్లా/ జమ్మలమడుగు ఆగస్టు 8 (మహి న్యూస్) జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని 42 మంది లబ్ధిదారులకు రూ.24,54,904 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన భూపేష్ సుబ్బరామిరెడ్డి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి



రాయచోటి, మహిన్యూస్, ఆగస్టు 08: నూతన తరహా బోధనా విధానాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసే సంస్థ శశి ట్యుటోరియల్స్ అని నిర్వాహకురాలు ప్రశాంతి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ, పోటీ తత్వాన్ని పెంపొందించే ఉద్దేశంతో శశి ట్యుటోరియల్స్ లక్ష్యమన్నారు. శశి ట్యుటోరియల్స్ లో "కాన్సెప్ట్, క్యారెక్టర్" రెండూ నేర్పిస్తామని నిర్వాహకులు అన్నారు. ప్రతి పిల్లవాడు తనలో ఉన్న ప్రతిభను గుర్తించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనేదే మా ధ్యేయం అన్నారు. ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు నిపుణులైన టీచర్ల ద్వారా బోధన చేయబడుతుందన్నారు. "ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో చదివే ప్రతి విద్యార్థికి అదనపు సహాయం అవసరం అవుతుందని, ఆ లోటును శశి ట్యుటోరియల్స్ తీరుస్తుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు కూడా అందుబాటు ధరలో నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం" అని శశి ట్యుటోరియల్స్ నిర్వాహకులు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9985831618 ను సంప్రదించండి.

## నవోదయ 6 వ తరగతి ప్రవేశ పరీక్షకు గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు




ఒంగోలు, మహి న్యూస్, ఆగస్టు 8: ఒంగోలు జవహర్ నవోదయ పాఠశాలలో 6 వ తరగతికి అడ్మిషన్లకు నిర్వహించే ప్రవేశ పరీక్ష దరఖాస్తుకు గడువు పొడిగిం చారని ప్రిన్సిపల్ సి.శివరాం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రకాశం జిల్లా పరిధిలో 5 వతరగతి చదువుతున్న విద్యార్థులు జవహర్ నవోదయ పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. ఈ అడ్మిషన్లకు నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2027-28వ సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 10 వ తేదీ వరకు గడువు పొడిగించారన్నారు.ఈ నెల 11,12 తేది లలో దరఖాస్తు పత్రాలలో ఏమైనా తప్పులు ఉంటే సవరణకు అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఉద్దానం తాగునీటి ప్రాజెక్టును పరిశీలించిన నాబార్డ్ సీజీఎం

శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 8 : ఉద్దానం ప్రాంత ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక ఉద్దానం తాగునీటి ప్రాజెక్టును నాబార్డ్ ప్రధాన కార్యాలయ చీఫ్ జనరల్ మేనేజర్ సోమైందర్ సింగ్ తన బృందంతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాబార్డ్ గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో అమలు చేసిన "ఉద్దానం ప్రాంతానికి సురక్షిత తాగునీటి సరఫరా" ప్రాజెక్టు పనితీరును ఆయన సమీక్షించారు. ఈ పర్యటనలో



నాబార్డ్ డీడీఎం, ఆర్ఐడీఎఫ్ కన్సల్టెంట్, గ్రామీణ నీటి సరఫరా శాఖ డివిజనల్ ఇంజనీర్ తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన నీటి సేకరణ, పంపింగ్, శుద్ధి, నిల్వ, పంపిణీ వ్యవస్థలను అధికారులు సీజీఎంకు వివరించారు.

### 700 కోట్ల ప్రాజెక్టుకు నాబార్డ్ నుంచి ?125 కోట్ల సహాయం

ఉద్దానం ప్రాంతంలో సురక్షిత తాగునీటిని అందించేందుకు చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుకు మొత్తం ?700 కోట్ల అంచనా వ్యయం కాగా, నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ కింద ?125 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించింది. ప్రాజెక్టుకు సంబంధించిన భౌతిక నిర్మాణ పనులు జనవరి 2024 నాటికి పూర్తయ్యాయి. అనంతరం ప్రాజెక్టు ద్వారా ఉద్దానం ప్రాంతంలోని వివిధ గ్రామాలు, నివాస ప్రాంతాలకు సురక్షిత తాగునీటి సరఫరా కొనసాగుతోంది.

### హీరామండలం పంప్‌హౌస్ పరిశీలన

పర్యటనలో భాగంగా సీజీఎం సోమైందర్ సింగ్ హీరామండలం వంశధార రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ఇంటేక్ వెల్, పంప్‌హౌస్, 529 మీటర్ల అప్రోచ్ బ్రిడ్జిని పరిశీలించారు. రిజర్వాయర్ నుంచి నీటిని సేకరించి మేలియాపుట్టిలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు తరలించే ప్రక్రియను అధికారులు వివరించారు. ప్రస్తుతం నీటిని పంపింగ్ చేస్తున్న 1,300 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన మూడు మోటార్ల పనితీరును సీజీఎం స్వయంగా పరిశీలించారు. ఈ మోటార్ల ద్వారా నిమిషానికి సుమారు 57,805 లీటర్ల నీటిని మేలియాపుట్టి శుద్ధి కేంద్రానికి తరలిస్తున్నట్లు అధికారులు వివరించారు. నీటి సేకరణ నుంచి శుద్ధి కేంద్రానికి తరలింపు వరకు ప్రతి దశలో వ్యవస్థ



సామర్థ్యం, నిర్వహణ, నిరంతర నీటి సరఫరాకు తీసుకుంటున్న చర్యలను సీజీఎం అడిగి తెలుసుకున్నారు.

### మేలియాపుట్టి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిశీలన

అనంతరం సీజీఎం మేలియాపుట్టి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. అక్కడ నీటిని సురక్షిత తాగునీటిగా మార్చే వివిధ శుద్ధి దశలను పరిశీలించారు. ప్రీ-సెట్లింగ్ ట్యాంక్, ఏరేటర్, క్లారిఫ్లోక్యులేటర్, కెమికల్ హౌస్ తదితర విభాగాలను ఆయన పరిశీలించి, నీటి శుద్ధి ప్రక్రియ, నాణ్యత ప్రమాణాలు, ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నిరంతరాయంగా, నాణ్యమైన సురక్షిత తాగునీరు అందించేందుకు శుద్ధి కేంద్రం పనితీరును సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.

### ఎదురాపల్లి గ్రామంలో నీటి పంపిణీ వ్యవస్థ పరిశీలన

పర్యటనలో భాగంగా పలాస నియోజకవర్గ పరిధిలోని ఎదురాపల్లి గ్రామంలోని ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ ను కూడా సీజీఎం సందర్శించారు. అక్కడ నీటి నిల్వ, సరఫరా, పంపిణీ వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్టు ద్వారా అందుతున్న తాగునీటి సరఫరా పరిస్థితిని అధికారులు సీజీఎంకు వివరించారు. నీటి పంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా అవసరమైన నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు.

### నాబార్డ్ ఆర్థిక సహాయాన్ని ప్రజలకు తెలియజేయాలి

ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణానికి నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ ద్వారా అందించిన ఆర్థిక సహాయాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా ప్రాజెక్టు పరిధిలోని ప్రముఖ ప్రదేశాల్లో నాబార్డ్ ఆర్థిక సహాయ వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని సీజీఎం అధికారులను ఆదేశించారు. నాబార్డ్ అందిస్తున్న ఆర్థిక సహాయంతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల కల్పనకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

### 807 నివాస ప్రాంతాలకు సురక్షిత తాగునీరు

ఉద్దానం తాగునీటి ప్రాజెక్టు ద్వారా పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాలతో పాటు మేలియాపుట్టి, నందిగామ్ మండలాల పరిధిలోని 807 హాబిటేషన్లకు సురక్షిత తాగునీటి సదుపాయం అందుతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 5.5 లక్షల మంది ప్రజలకు రోజుకు ప్రతి వ్యక్తికి 111 లీటర్ల చొప్పున (111 ఎల్పీసీడీ) సురక్షిత తాగునీటిని అందించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

### ఉద్దానం ప్రాంతానికి ఎంతో కీలకమైన ప్రాజెక్టు

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధుల సమస్యతో తీవ్రంగా ప్రభావితమైన ఉద్దానం ప్రాంతంలో సురక్షిత తాగునీటి సరఫరా అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తోంది. తాగునీటి వనరులను అభివృద్ధి చేసి, శుద్ధి చేసిన నీటిని భారీ స్థాయిలో గ్రామీణ ప్రాంతాలకు సరఫరా చేయడం ద్వారా ఉద్దానం ప్రాంత ప్రజలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరనుంది.

### ప్రాజెక్టు నిర్వహణపై ప్రత్యేక దృష్టి

ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత కూడా నీటి సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించడం, మోటార్లు, పంప్‌హౌస్‌లు, శుద్ధి కేంద్రాలు, రిజర్వాయర్లు, పైప్‌లైన్లు తదితర మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించవచ్చని అధికారులు తెలిపారు. పర్యటన సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణం, నీటి శుద్ధి, నిల్వ, పంపింగ్, పంపిణీ వ్యవస్థల పనితీరును సమగ్రంగా పరిశీలించిన నాబార్డ్ సీజీఎం సోమైందర్ సింగ్, ప్రాజెక్టు ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకు సురక్షిత తాగునీరు అందుతున్న తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఉద్దానం ప్రాంత ప్రజలకు సురక్షిత తాగునీటిని అందించడంలో నాబార్డ్ ఆర్ఐడీఎఫ్ ఆర్థిక సహకారంతో అమలైన ఈ ప్రాజెక్టు కీలకమైన మౌలిక సదుపాయంగా నిలుస్తోంది.

# రైతులకు అండగా నిలవాలి

### సాగునీటిని ప్రణాళికా బద్ధంగా వినియోగించాలి

గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 8: ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్ వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పరిమితంగా ఉన్న నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాగునీటిని పొదుపుగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకునేలా అవగాహన కల్పించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రైతులు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులకు నష్టం వాటిల్లినప్పుడు పంట బీమా ద్వారా భరోసా కల్పించేందుకు ఈ-క్రాప్ నమోదు ఎంతో కీలకమని తెలిపారు. పులిచింతల ప్రాజెక్టు ద్వారా అందుబాటులో ఉన్న నీటిని




వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. అదేవిధంగా గోదావరిలో నీటి లభ్యత పెరిగినప్పుడు పట్టిసీమ ద్వారా డెల్టా ప్రాంతానికి నీటిని అందించే అవకాశాలను పరిశీలించవచ్చని తెలిపారు. నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసి, రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రణాళికను రూపొందించాలని సూచించారు. త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టంగా సూచించారని సమావేశంలో మంత్రి వివరించారు. త్రాగునీటి అవసరాలను పూర్తిగా తీర్చిన అనంతరం అందుబాటులో ఉన్న నీటి మేరకు సాగునీటి అవసరాలను ప్రణాళికాబద్ధంగా తీర్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో నీటి వనరుల లభ్యత, సాగునీటి అవసరాలను సమగ్రంగా పరిశీలించి రైతులకు సాధ్యమైనంత మేరకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటి వనరులతో సమగ్ర ప్రణాళికతో రైతులకు ఎక్కువ ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి వనరుల లభ్యత, సాగునీటి అవసరాలు, రైతుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇరిగేషన్, వ్యవసాయ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి, సాగునీటి సంఘాల అధ్యక్షులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ నేత యస్. విష్ణువర్ధన్ రెడ్డి

## సోలార్ భూసేకరణ సమస్యపై రైతులకు అండగా ఉంటాం

కదిరి, మహి న్యూస్, ఆగస్టు 8 : నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత సోలార్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సమస్యలను ఎదుర్కొంటున్న రైతులు తమ సమస్యలను బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు యస్. విష్ణువర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 200 మంది రైతులు శనివారం కదిరిలో యస్. విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, సోలార్ ప్రాజెక్టు కోసం ప్రతిపాదిత 16 వేల ఎకరాల్లో భూసేకరణ వల్ల తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు, తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలను వివరించారు. ముఖ్యంగా మర్రికొమ్మదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు తమ సమస్యలను ఆయనకు తెలియజేశారు. రైతులు వివరించిన సమస్యలను యస్. విష్ణువర్ధన్ రెడ్డి సానుకూలంగా విని, వారి ఇబ్బందులను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని



హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, వారి సమస్యలకు న్యాయబద్ధమైన పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సహాయ సహకారాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని పేర్కొన్నారు. సోలార్ ప్రాజెక్టు విషయంలో రైతుల ఆందోళనలు, అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులు తమ సమస్యలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి తరపున ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని యస్. విష్ణువర్ధన్ రెడ్డి భరోసా ఇచ్చారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని, రైతులకు అండగా నిలిచి, వారి సమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని రైతులు రాజేశ్, తిమ్మా రెడ్డి, ఉత్తమ రెడ్డి, సుదర్శన్, కోటాగుల వెంకటేష్ బీజేపీ మండల్ ప్రెసిడెంట్ బాబాజాన్ తిరుమలనాయుడు, ఖాదర్ వలి, వెంకటేష్, నాగేష్ ,తదితర రైతులు పాల్గొన్నారు

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com